


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 18-07-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 264 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# నామినేటెడ్ జాతర



**వై.వి. సుబ్బారెడ్డి**
తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్



**కెకె రాజు**
రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్



**అక్కరమాని విజయనిర్మల**
వీఎంఆర్‌డిఏ ఛైర్మన్



**కాయల వెంకటరెడ్డి**
రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్



**జి. వెంకటేశ్వరరావు**
స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఛైర్మన్



**డా॥ మల్ల విజయప్రసాద్**
రాష్ట్ర విద్యావిభాగం వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్



**చొక్కాకుల లక్ష్మి వెంకటరావు**
విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రో కెమికల్ ఇన్‌వెస్ట్‌మెంట్ రీజియన్ ఛైర్మన్



**ఎస్. సుధాకర్**
రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్



**జాన్ వెస్లీ**
రాష్ట్ర మైనార్టీ విభాగం ఛైర్మన్



**కొండ రమాదేవి**
జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్



**దాడి రత్నాకర్**
రాష్ట్ర గ్రంథాలయ కార్పొరేషన్ ఛైర్మన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పోస్టుల వివరాలను మంత్రులు మేకతోటి సుచరిత, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ శనివారం ప్రకటించారు.పోస్టుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 56 శాతం పదవులు కేటాయించారు. 135 పోస్టుల్లో మహిళలకు 68, పురుషులకు 67 పదవులు ఇచ్చారు. నామినేటెడ్ పోస్టుల ఎవరెవరు దక్కించుకున్నారనేది ఒకసారి పరిశీలిస్తే..

- కాపు కార్పొరేషన్ ఛైర్మన్‌గా అడపా శేషు
- క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పాతపాటి సర్రాజు
- కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్‌గా తుమ్మల చంద్రశేఖర్
- బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సుధాకర్
- రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్‌గా చింతలచెరువు సత్యనారాయణరెడ్డి
- ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్‌గా ఎ.మల్లికార్జునరెడ్డి
- ఏపీఐఐసీ ఛైర్మన్‌గా మెట్టు గోవిందరెడ్డి
- వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్‌గా ఖాదర్ బాషా
- శ్రీశైలం దేవస్థానం బోర్డు ఛైర్మన్‌గా రెడ్డివారి చక్రపాణిరెడ్డి
- శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు ఛైర్మన్‌గా బి. బీరేంద్రవర్మ
- కాణిపాకం దేవస్థానం బోర్డు ఛైర్మన్‌గా రెడ్డి ప్రమీలమ్మ
- ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా హేమమాలినిరెడ్డి
- గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్

తరువాయి 2లో..

# సామాజిక వికాసం...

## ఏపీలో నామినేటెడ్ పోస్టుల ప్రకటన

## మహిళలు, వెనకబడిన వర్గాలు, దళితులకు ప్రాధాన్యం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పోస్టుల వివరాలను మంత్రులు మేకతోటి సుచరిత, చెల్లు బోయిన వేణుగోపాల కృష్ణ శనివారం ప్రకటించారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలు, వెనకబడిన వర్గాలు, దళితులకు ప్రాధాన్యం ఇచ్చారు. పోస్టుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 56 శాతం పదవులు కేటాయించారు. 135 పోస్టుల్లో మహిళలకు 68, పురుషులకు 67 పదవులు ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) ఈ సందర్బంగా సజ్జల మాట్లాడుతూ.. పదవులేవీ అలంకారప్రాయం కాదని అన్నారు. ఈ ప్రక్రియలో సామాజిక న్యాయం పాటించామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 76 పదవులు కేటాయించామన్నారు. వెనుకబడిన తరగతులకు 56 శాతం పదవులు కేటాయించినట్లు వివరించారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు పెద్దపీట వేశామని చెప్పారు.

పౌర సరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్‌గా ద్వారంపూడి భాస్కర్‌రెడ్డి, వీఎంఆర్డీఏ ఛైర్ పర్సన్‌గా అక్కరమాని విజయనిర్మల, ఏపీఎస్‌ఆర్టీసీ రీజనల్ ఛైర్‌పర్సన్‌గా గాదల బంగారమ్మ, గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గా రెడ్డి పద్మావతి, మారిటైం బోర్టు ఛైర్మన్‌గా విజయనగరం జిల్లాకు చెందిన కాయల వెంకట్‌రెడ్డి, టిడ్కో ఛైర్మన్‌గా జమ్మాన ప్రసన్నకుమార్, డీసీసీబీ ఛైర్మన్‌గా నెక్కల నాయుడుబాబు, కాపు కార్పొరేషన్ ఛైర్మన్‌గా అడపా శేషగిరి, ఏపీ గ్రీనింగ్ బ్యూటీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎన్.రామారావు, ఏపీ సామాజిక న్యాయ సలహాదారుగా జూపూడి ప్రభాకర్‌రావు, తిరుపతి స్మార్ట్ సిటీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా నరమల్లి పద్మజ, ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా నసీర్ అహ్మద్, బ్రహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సుధాకర్, ఏపీఐఐసీ ఛైర్మన్‌గా

తరువాయి 2లో..

# మోదీ, పవార్ భేటీ..



దిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ శనివారం సమావేశమయ్యారు. ప్రధాని నివాసంలో జరిగిన ఈ భేటీ 50 నిమిషాల పాటు కొనసాగింది. వారి సమావేశానికి సంబంధించిన చిత్రాన్ని ప్రధాన మంత్రి కార్యాలయం ట్విటర్‌లో షేర్ చేసింది. 'రాజ్యసభ ఎంపీ శరద్ పవార్ ప్రధాని మోదీని కలుసుకున్నారు' అంటూ వెల్లడించింది. అయితే భేటీకి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా.. శరద్ పవార్ వచ్చే ఏడాది జరగనున్న రాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలుస్తారంటూ గత కొద్దికాలంగా వార్తలు వస్తున్నాయి. అయితే విపక్ష పార్టీల అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ వచ్చిన వార్తలను ఆయన తోసిపుచ్చారు. 'అధికార పార్టీకి 300 మందికి పైగా ఎంపీలున్నారు. ఫలితం ఎలా ఉంటుందో నాకు తెలుసు. అవన్నీ ఊహాగానాలే' అంటూ పవార్ ఖండించారు. అయితే ఈ సమయంలో ఇరువురు నేతల మధ్య జరిగిన సమావేశానికి ప్రాధాన్యం సంతరించుకుంది.

# మీ సేవలు మరువలేనివి

## శాసన సభాపతి తమ్మినేని సీతారామ్



శ్రీకాకుళం : కోవిడ్ సమయంలో కోవిడ్ బాధితుల ఇంటికి వెళ్లి వారిలో మనోధైర్యాన్ని నింపి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడంలో ఆశావర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లు అందించిన సేవలు మరువలేనివని శాసన సభాపతి తమ్మినేని సీతారామ్ కొనియాడారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు కోవిడ్ చెక్ చేసుకునే పరికరాల పంపిణీ కార్యక్రమం ఆమదాలవలస మార్కెట్ యార్డులో శనివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసన సభాపతి ముఖ్యఅతిథిగా పాల్గొని కోవిడ్ సమయంలో ఇంటింటికి వెళ్లి పల్స్ సర్వే, ఫీవర్ సర్వే చేయడానికి ఉపయోగపడే పల్స్ ఆక్సీమీటర్లను, థర్మల్ స్కానర్లను, ఫేస్ మాస్క్ లను ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా వర్కర్లకు అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభాపతి మాట్లాడుతూ మథర్ థెరిసాకు, సిస్టర్ నిర్మలకు ప్రతినిధులు ఆరోగ్య

తరువాయి 2లో..

# ఏపీలో 2,672 కేసులు.. 18 మరణాలు

## బులెటిన్ విడుదల చేసిన వైద్యారోగ్య శాఖ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 91,594 పరీక్షలు నిర్వహించగా.. 2,672 కేసులు నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 19,37,122 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల 18 మంది బాధితులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 13,115కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 2,467 మంది బాధితులు కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కోలుకున్న వారి సంఖ్య 18,98,966కి చేరినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 25,041 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,34,88,031 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది.




# ఎర్రమట్టి దిబ్బలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా

## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం : విశాఖలో సహజసిద్ధంగా ఏర్పడిన ఎర్రమట్టి దిబ్బలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ పరిధిలోని నాలుగో వార్డులో ఉన్న ఎర్రమట్టిదిబ్బలను మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు. ఇటీవల ఎర్రమట్టిదిబ్బలపై వచ్చిన వార్తల నేపథ్యంలో జీవీఎంసీ, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు, మీడియా సమక్షంలో మంత్రి పరిశీలించారు. అయితే ఎర్రమట్టి తరలింపు గురైన భూములను ఎర్రమట్టిదిబ్బలు కావని నేర్లవలస ప్రాంతంలో ఉన్న భూములు అని ఎమ్మార్వో తేల్చారు. ఎర్రమట్టి తరలిస్తున్న వారిపై నిఘా ఉంచి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. ఈ సందర్బంగా మంత్రి ఎర్రమట్టిదిబ్బల ప్రాంతంలో కిలోమీటర్ మేర నడుచుకుంటూ వెళ్లి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సహజసిద్ధంగా ఏర్పడిన ప్రకృతి అందాలను కాపాడుకుని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత

తరువాయి 2లో..



# లాన్స్ నాయక్ కుటుంబానికి రూ.50 లక్షలు

## అందజేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన



శ్రీకాకుళం : లాన్స్ నాయక్ లావేటి ఉమామహేశ్వర రావు కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అందజేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ లావేటి ఉమామహేశ్వర రావు సతీమణి నిరోషాకు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, తూర్పు కాపు, కాళింగ, కళింగ కోమటి కార్పొరేషన్ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్, పేరాడ తిలక్, అంధవరపు సూరిబాబు సమక్షంలో చెక్ ను అందజేశారు. లావేటి ఉమామహేశ్వర రావు 2020 జూలై 18వ తేదిన కాశ్మీర్ లో టెర్రరిస్టులు అమర్చిన బాంబులను నిర్వీర్యం చేస్తుండగా బాంబు పేలడంతో మృతి చెందారు. ఉమామహేశ్వర రావు 2003 మార్చి 14వ తేదిన సైన్యంలో చేరారు. లావేటి ఉమామహేశ్వర రావు కుటుంబాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పరామర్శించి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. హామీ మేరకు ఉప ముఖ్యమంత్రి కృషి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టిలో పెట్టారు. ముఖ్య మంత్రి వెంటనే స్పందించి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి రూ.50 లక్షలు విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం తరపున కుటుంబ పింఛను, ఇతర నగదు ప్రయోజనాలు విడుదల చేశారు. వార్ విడో గుర్తింపు కార్డు, కుటుంబ సభ్యుల ఆధారిత కార్డు ఇప్పటికే జారీ చేశారు. ఈ సంధర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ లావేటి ఉమామహేశ్వర రావు దేశ ప్రజల రక్షణలో భాగంగా వీర మరణం పొందారన్నారు. దేశానికి జవాన్, రైతు వెన్నెముకలని అన్నారు. దేశ భద్రతకు ప్రాణాలు త్యాగం చేశారని చెప్పారు. లావేటి ఉమామహేశ్వర రావు కుటుంబానికి అండగా ప్రభుత్వం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్య మంత్రి మనసున్న మహా నీయుడని, కుటుంబాన్ని ఒక అన్నగా ఆదుకుంటారు అన్నారు. పిల్లలను బాగా చదివించాలని, మంచి భవిష్యత్తు కల్పించాలని ఆయన సూచించారు.

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ఉమామహేశ్వర రావు సేవలు చిరస్మరణీయమన్నారు. ఆర్ధిక సహాయం కుటుంబ భవిష్యత్తు కోసమని ఆయన సేవలను వెలకట్టలేమని పేర్కొన్నారు. కుటుంబానికి ముఖ్యంగా పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలని ఆయన సూచించారు.

ఉమామహేశ్వర రావు సతీమణి నిరోషా మాట్లాడుతూ కుటుంబానికి అండగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ కు, శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం, నివాస స్థలం కోసం ప్రతిపాదనలు సమర్పించామని చెప్పారు. అంతకు ముందు తహశీల్దార్ ఎన్. వెంకట రావు, వి.అర్.ఒ పి. వెంకటరత్నం, మంత్రి పి.అర్.ఓ సత్య ప్రసాద్ ఉమామహేశ్వర రావు సతీమణి నిరోషాను,కుమార్తెలు వైష్ణవి ప్రియ, పర్ణితను హడ్కో కాలనీలో వారి నివాసం నుంచి ప్రోటోకాల్ వాహనంలో మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర రావు కుమార్తెలు వైష్ణవి ప్రియ, పర్ణిత, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఆర్డీఓ ఐ. కిషోర్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి సత్యానంద్., ఎచ్చెర్ల సూర్యనారాయణ, ఎం.వి.పద్మావతి, సురంగి మోహన్ రావు, చౌదరి సతీష్, ఉమామహేశ్వర రావు బంధు మిత్రులు పాల్గొన్నారు.



## గతంలో నీతి కబుర్లు..ఇప్పుడు పన్నులు

### తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



అమరావతి: ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు దూసుకెళుతున్నాయని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. వ్యాట్, అదనపు వ్యాట్, సుంకం పేరుతో ప్రజలపై భారం మోపుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెరిగిన పెట్రోల్ ధరలపై నీతి కబుర్లు చెప్పిన సీఎం జగన్.. అధికారం చేపట్టిన తర్వాత పెట్రోల్, డీజిల్‌పై పన్నులు ఎందుకు తగ్గించట్లేదని నిలదీశారు. ఇతర రాష్ట్రాల పెట్రోల్ బంకుల్లో ఏపీ కంటే తక్కువ ధర బోర్డులు పెట్టారని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

### ఎర్రమట్టి దిబ్బలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా

మనపై ఉందని అన్నారు. ఎర్రమట్టి దిబ్బలు విశాఖకే కాకుండా రాష్ట్రానికి కూడా తలమానికమైనవని అన్నారు. 261 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎర్రమట్టి దిబ్బలు ఇప్పుడు చెట్లు, మొక్కల తో నిండి ఉండటంతో పర్యావరణపరంగా వాటిని తొలగించడం అసాధ్యమని.. ఐదెకరాలు గుర్తించి ఇస్తే ఆ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా, సినిమా షూటింగులకు అనువుగా మారుస్తామని అన్నారు. దీని ద్వారా దేశీయ పర్యాటకులని కాకుండా విదేశీ పర్యాటకులను కూడా ఆకర్షించవచ్చని మంత్రి అన్నారు. పర్యాటకానికి అనువుగా రహదారి, 2-3 వ్యూ పాయింట్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పర్యాటకులు ఎంజాయ్ చేసేలా తీర్చిదిద్దుతున్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని ఉన్నారు. విశాఖ నుంచి భీమిలి వరకు ఉన్న 30 కిలోమీటర్ల పరిధిలోని బీచ్ లను అభివృద్ధి చేసి పర్యాటకులకు కావలసిన మౌలిక సదుపాయాలు.. రోడ్లు, టాయిలెట్ వాటర్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. బుద్ధిజంకు పేరుగాంచిన తొట్లకొండ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రకృతి మనకు ఇచ్చిన వనరులు ఆక్రమణలకు గురి కాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. రెవెన్యూ పోలీస్ శాఖలు సమన్వయంతో పర్యాటక ప్రదేశాలను పర్యాటకులకు ఆహ్లాదకరంగా మార్చి వారికి భద్రత కల్పించేలా అధికారులను ఆదేశించామన్నారు. ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రితోపాటు జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ, ఏసీపీ శ్రీనివాసరావు, ఆర్డీఓ కిషోర్, జిల్లా టూరిజం అధికారి పూర్ణిమ, డివిజనల్ మేనేజర్ ప్రసాద్ రెడ్డి, మైన్స్ డిపార్ట్మెంట్ ఏడీ, ఎమ్మార్వో ఈశ్వర రావు, వైసీపీ 4వ వార్డు కార్పొరేటర్ కొండబాబు, వైసీపీ 1వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రామునాయుడు, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలు మరువలేనివి

కార్యకర్తలు, ఆశావర్కర్లు, వాలంటీర్లు అని అభివర్ణించారు. ప్రపంచానికి పెనుసవాలుగా మారి, ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ బారిన పడిన బాధితులకు మీరు అందించిన సేవలు మరువలేనిదని అన్నారు. కరోనా మొదటి దశ, రెండవ దశ రెండు పర్యాయాలు సమర్ధవంతంగా ఎదుర్కొని నిలబడగలిగామంటే అందుకు కారణం ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లే అని అన్నారు. అలాగే వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఈ కరోనా సమయంలో అద్భుతమైన సేవలు అందజేశారని సభాపతి తెలిపారు. ఇదేస్ఫూర్తితో థర్డ్ వేవ్ వస్తే సమర్ధవంతంగా ఎదుర్కొనేలా మరింత ఉత్సాహంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని చేయాలని శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని పూజారి పేట, తహశీల్దారు కార్యాలయం రహదారిలో రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాపతి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా శాసన సభాపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కను నాటడం బాధ్యతగా చేపట్టాలన్నారు. వారి పుట్టినరోజు, పెండ్లిరోజు, ఇతర ప్రత్యేక సందర్భాలలో ఒక్కొక్కరూ ఒక మొక్కను తప్పనిసరిగా నాటాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దారు పద్మావతి, బొడ్డేపల్లి రమేష్ కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, జి.కె.వెంకబాబు, పొన్నాడ చిన్నారావు, మామిడి ప్రభాకర్ రావు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### సామాజిక వికాసం...సమున్నత ఆశయం

మెట్టు గోవిందరెడ్డిని నియమించారు.
శ్రీకాకుళం జిల్లా: 7 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 6 పోస్టులు,
విజయనగరం జిల్లా: 7 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 5 పోస్టులు
విశాఖ జిల్లా: 10 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 5 పోస్టులు
తూర్పు గోదావరి: 17 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 9 పోస్టులు
పశ్చిమగోదావరి: 12 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 6 పోస్టులు
కృష్ణా జిల్లా : 10 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 6 పోస్టులు
గుంటూరు జిల్లా : 9 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 6 పోస్టులు
ప్రకాశం జిల్లా: 10 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 5 పోస్టులు
నెల్లూరు జిల్లా: 10 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 5 పోస్టులు
చిత్తూరు జిల్లా: 12 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 7 పోస్టులు
అనంతపురం : 10 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 5 పోస్టులు
వైఎస్సార్ జిల్లా: 11 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 6 పోస్టులు
కర్నూలు జిల్లా: 10 పోస్టుల్లో ఎస్సీ/ఎస్టీ/బీసీలకు 5 పోస్టులు

# నామినేటెడ్ జాతర

ఛైర్మన్‌గా నర్తు రామారావు
-ఉపాధి కల్పన అభివృద్ధి సొసైటీ ఛైర్మన్‌గా శ్యాంప్రసాద్‌రెడ్డి
-ఏపీ మారిటైం బోర్డ్ ఛైర్మన్‌గా కాయల వెంకటరెడ్డి
-ఏపీ టిడ్కో ఛైర్మన్‌గా జమ్మన ప్రసన్నకుమార్
-ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మొండితోక అరుణ్‌కుమార్
-మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా షేక్ ఆసిఫ్
-హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా దవులూరి దొరబాబు
-నాట్యకళ అకాడమీ ఛైర్మన్‌గా కుడుపూడి సత్య శైలజ
-సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ ఛైర్‌పర్సన్‌గా టి.ప్రభావతి
-సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ద్వారంపూడి భాస్కర్‌రెడ్డి
-రూరల్ వాటర్ సప్లై సలహాదారుగా బొంతు రాజేశ్వరరావు
-ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఛైర్మన్‌గా వంకా రవీంద్రనాథ్
-కార్మిక సంక్షేమ బోర్డు వైస్‌ఛైర్మన్‌గా దాయల నవీన్‌బాబు
-సాహిత్య అకాడమీ ఛైర్‌పర్సన్‌గా పిల్లంగొల్ల శ్రీలక్ష్మి
-రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కనుమూరి సుబ్బరాజు
-కనీస వేతన సలహా బోర్డు ఛైర్‌పర్సన్‌గా బర్రి లీల
-సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా సుస్మిత
-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా పొనాక దేవసేన
-రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మేరుగ మురళీధర్
-సంగీత నృత్య అకాడమీ ఛైర్‌పర్సన్‌గా పొట్టెల శిరీష యాదవ్
-ఏపీ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్స్‌డ్ ఎంప్లాయిస్ ఛైర్మన్‌గా షేక్ సైదాని
-పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మెట్టుకూరు చిరంజీవిరెడ్డి
-ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నవీన్ నిశ్చల్
-ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా నదీం అహ్మద్
-నాటక అకాడమీ ఛైర్మన్‌గా యెట్టి హరిత
-APSRTC రీజనల్ బోర్డ్ ఛైర్మన్‌గా ఎం.మంజుల (అనంతపురం)
-APSRTC రీజనల్ బోర్డ్ ఛైర్‌పర్సన్‌గా జి.బంగారమ్మ (విజయనగరం)
- APSRTC రీజనల్ బోర్డు ఛైర్మన్‌గా తాతినేని పద్మావతి (కృష్ణా)
-APSRTC రీజనల్ బోర్డ్ ఛైర్మన్‌గా మెట్టపల్లి చిన్నప్పరెడ్డి విజయానందరెడ్డి
-APSRTC రీజనల్ బోర్డ్ ఛైర్మన్‌గా బత్తుల సుప్రజ
- విద్యాసంస్థలు, వసతుల కార్పొరేషన్ ఛైర్మన్‌గా మళ్ల విజయప్రసాద్
-న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (NEDCAP) ఛైర్మన్‌గా కె.కన్నప్పరాజు కె.కె.రాజు
-క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బొల్లవరపు జాన్‌వెస్లీ
-బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా సీతంరాజు సుధాకర్
-సామాజిక న్యాయ సలహాదారుగా జూపూడి ప్రభాకర్‌రావు
-రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా షమీమ్ అస్లామ్
-ఫోక్ అండ్ క్రియేటివిటీ అకాడమీ ఛైర్మన్‌గా కొండవీటి నాగభూషణం
-లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కాకుమాను రాజశేఖర్
-సొసైటీ ఫర్ ఆంధ్రప్రదేశ్ నెట్‌వర్క్(%ఖ్యాూచీజు%) ఛైర్మన్‌గా బాచిన కృష్ణచైతన్య
-రాష్ట్ర టైలర్ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఛైర్మన్‌గా షేక్ సుభాషిణి
-రాష్ట్ర పర్యావరణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా గుబ్బ చంద్రశేఖర్
-పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఆరెమండ వరప్రసాద్‌రెడ్డి
-హ్యాండిక్యాప్ అండ్ సీనియర్ సిటిజన్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ముంతాజ్ పఠాన్
-షేక్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా షేక్ ఆషా బేగం
-హిస్టరీ అకాడమీ ఛైర్మన్‌గా కుర్రా నాగమల్లేశ్వరి
-గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్‌గా మందపాటి శేషగిరిరావు
-స్పోర్ట్ అథారిటీ ఛైర్మన్‌గా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి
-ఏపీ ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ ఛైర్మన్‌గా పెర్లప్పగారి భాగ్యమ్మ
-మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా పమిరెడ్డిగారి పెద్దనాగిరెడ్డి
-ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కర్ర గిరిజ
-ఏపీ మీట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మాదిగ శ్రీరాములు
-ఏపీ ఆయిల్ ఫెడరేషన్ ఛైర్మన్‌గా షేక్ గౌసియా బేగం
-రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కరీముల్లా షేక్ అమీన్
- APCOB ఛైర్మన్‌గా మల్లెల ఝాన్సీరెడ్డి
-హ్యాండ్‌క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బడిగించల విజయలక్ష్మి
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డ్ ఛైర్మన్‌గా పులి సునీల్‌కుమార్
- రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కోడూరు అజయ్‌రెడ్డి
- రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్‌గా బద్వేల్ షేక్ గౌస్ లాజమ్
- అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా వి.లీలావతి
- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా సువ్వారి సువర్ణ (శ్రీకాకుళం)
- అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా కోరాడ ఆశాలత (శ్రీకాకుళం)
- కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఛైర్‌పర్సన్‌గా చల్లా సుగుణ (శ్రీకాకుళం)
- డీసీసీబీ ఛైర్మన్‌గా కరిమి రాజేశ్వరరావు (శ్రీకాకుళం)
- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా రెడ్డి పద్మావతి (విజయనగరం)
- బొబ్బిలి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్‌పర్సన్‌గా పార్వతి
- డీసీఎంఎస్ ఛైర్మన్‌గా అవనాపు భావన (విజయనగరం)
- డీసీసీబీ ఛైర్మన్‌గా నెక్కల నాయుడుబాబు (విజయనగరం)
- VKPCPIR ఛైర్మన్‌గా చొక్కాకుల లక్ష్మి (విశాఖ)
- VMRDA ఛైర్మన్‌గా అక్రమాని విజయనిర్మల (విశాఖ)
- విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా జి.వెంకటేశ్వరరావు (విశాఖ)
- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా కొండా రమాదేవి (విశాఖ)
- జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా పళ్ల చిన్నతల్లి (విశాఖ)
- జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా సీహెచ్.అనిత (విశాఖ)
- రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ఎం.షర్మిలారెడ్డి
-రాజమండ్రి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా చందన నగేష్
-కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా రాజబాబు యాదవ్
-హితకారిణి సమాజం ఛైర్మన్‌గా మునికుమారి (తూ.గో)
-ఏలేశ్వరం డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌గా తోలాడ శైలజ పార్వతి
- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా దూలం పద్మ (తూ.గో)
-కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా రాగిరెడ్డి దీప్తి
-సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా మణికుమారి (తూ.గో)
-రాజమండ్రి అర్బన్ బ్యాంక్ ఛైర్మన్‌గా గిరిజాల తులసి
-ఈస్టర్న్ డెల్టా బోర్డ్ ఛైర్మన్‌గా ఏడిద చక్రపాణిరావు (తూ.గో)
-సహకార సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా ఆకుల వీర్రాజు (తూ.గో)
-సెంట్రల్ డెల్టా బోర్డ్ ఛైర్మన్‌గా కుడుపూడి వెంకటేశ్వర్ (తూ.గో)
-ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ఎం.ఈశ్వరి
-ఏలూరు స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బొడ్డాని అఖిల
-జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా చిర్ల పద్మశ్రీ (ప.గో)
-వెస్టర్న్ డెల్టా బోర్డ్ ఛైర్మన్‌గా గంజిమాల దేవి (ప.గో)
-జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా వేంద్ర వెంకటస్వామి (ప.గో)
-జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా పీవీఎల్ నరసింహరావు (ప.గో)
-జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా తిప్పరమల్లి పూర్ణమ్మ (కృష్ణా)
-కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా పడమట స్నిగ్ధ (కృష్ణా)
-అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా భవాని (కృష్ణా)
-సహకార సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా తన్నేరు నాగేశ్వరరావు (కృష్ణా)
-జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా బత్తుల దేవానంద్ (గుంటూరు)
-జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా వై.భాగ్యలక్ష్మి (గుంటూరు)
-జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా సీతారామాంజనేయులు (గుంటూరు)
-ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ఎస్.మీనాకుమారి (ప్రకాశం)
-జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా రాచగొర్ల వెంకట సుశీల (ప్రకాశం)
-జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా రావి పద్మావతి (ప్రకాశం)
-జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా మాదాశి వెంకయ్య (ప్రకాశం)
-నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ఎం.ద్వారకానాథ్
-జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా డి.శారద (నెల్లూరు)
-జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి (నెల్లూరు)
-జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా వి.చలపతి (నెల్లూరు)
-తిరుపతి స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నారమల్లి పద్మజ
-జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా సామకోటి నాగలక్ష్మి (చిత్తూరు)
-జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ (DCCB) ఛైర్మన్‌గా ఎం.రెడ్డమ్మ (చిత్తూరు)
-జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నైనార్ మధుబాల (చిత్తూరు)
-పలమనేరు-కుప్పం-మదనపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్‌గా వెంకట్‌రెడ్డి యాదవ్
-కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి
-జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా మద్దూరు సుభాష్ చంద్రబోస్ (కర్నూలు)
-జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా సన్నాల మహాలక్ష్మి (కర్నూలు)
-జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా చెంచన్నగారి శిరోమణి (కర్నూలు)
-AHUDA ఛైర్మన్‌గా మహాలక్ష్మి శ్రీనివాసులు (అనంతపురం)
-జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా లోమాడ ఉమాదేవి (అనంతపురం)
-పుట్టపర్తి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా లక్ష్మీనరసింహ
-జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌గా మానుకింద లిఖిత (అనంతపురం)
-జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా టి.చంద్రశేఖర్‌రెడ్డి (అనంతపురం)
-జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఎల్.ఉషారాణి (వైఎస్ఆర్ జిల్లా)
-అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా గురుమోహన్
-జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా చంద్రలీల (వైఎస్ఆర్ జిల్లా)

# 24 గంటలు తిరగకముందే
## హత్య కేసును చేధించిన సబ్బవరం పోలీసులు

సబ్బవరం : మండల కేంద్రంలోని పాత రిజిస్టర్ కార్యాలయం సమీపంలో నివసిస్తున్న వృద్ధురాలు వడిసిల అప్పలనర్సమ్మ(70) ఈనెల 14వ తేదీ బుధవారం హత్య గావించబడింది. 24 గంటలు తిరగకముందే సబ్బవరం పోలీసులు నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు .స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం విలేకర్ల సమావేశంలో సి ఐ చంద్రశేఖర్ రావు హత్య ఉదంతాన్ని గురించి విలేకరులకు వివరించారు వడిసల అప్పలనర్సమ్మ (70) వృద్ధురాలుపాత రిజిస్ట్రార్ కార్యాలయం సమీపాన ఇంటి వద్ద ఉంటుంది స్వతహాగా ఆస్తి పరురాలైన ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించి కొంతమంది యువకులు బంగారం, నగదు అధికంగా ఉండవచ్చు అని భావించి ఈ నేపథ్యంలో నింధితులు పసిగట్టి పథకం ప్రకారం ఆమెను నలుగురు నిందితులు హత్య చేశారు.ముందుగా వేసుకున్న పథకం ప్రకారం నాయనమ్మ పాలెం గ్రామానికి చెందిన గవర సాయి అక్షయ్(21), కిర్లంపల్లి గణేష్ (27 ),పెద వంగలి కి చెందిన జెట్టి శివ గణేష్ ( 22),మరో మైనర్ రెండు మోటార్ సైకిల్ పై వెళ్లారు ఆ వాహనాలను రైవాడ కెనాల్ వద్ద పార్క్ చేసి పెట్టారు తమ వెంట తెచ్చుకున్న బ్లాక్ ఆయిల్ స్ప్రేయ్ ను వృద్ధురాలు ముఖంపై చల్లారు.దీంతో ఆమె స్పృహ తప్పి పడిపోయింది ఆ సమయంలో ఆమె ఒంటి మీద ఉన్న బంగారు నగలు బీరువాలో ఉన్న మరికొన్ని నగలను ఆగంతకులు మూటగట్టుకుని తిరిగి వెళ్లి సమీపంలో వృద్ధురాలికి తెలవి



రావడంతో గుర్తు పడుతుందనే ఉద్దేశంతో చీరకొంగు మేడకు ఉరి బిగించి చంపేశారు. తర్వాత తమ తమ మోటార్సైకిల్పై పరారయ్యారు .సంఘటనా స్థలంలో ఒక వ్యక్తికి చెందిన వస్తువు ఆధారంగా నలుగురు నిందితులను పైడివాడ అగ్రహారం వద్ద అనుమానాస్పదంగా తిరగడంతో సమాచారం మేరకు అరెస్టు చేశామన్నారు. నిందితులను అనకాపల్లి కోర్టులో శుక్రవారం హాజరు పరిచినట్లు తెలిపారు. వారి నుంచి 16.4 7 బంగారం స్వాధీనం చేసుకున్నారు.

# డిఈఓ లింగేశ్వర రెడ్డి ఆకస్మిక తనిఖీ



భీమునిపట్నం : స్థానిక ఎం ఈ ఓ కార్యాలయాన్ని శనివారం డిఈఓ లింగేశ్వర రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో ఎంఈఓ మెసేజర్ తప్ప ఇతర సిబ్బంది లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలస్యంగా విధులకు హాజరైన ఎంఐఎస్ కో ఆర్డినేటర్ కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఎంఈ ఓకెఏ బాలా మణి ను ఆదేశించారు. కార్యాలయ సిబ్బంది ఉదయం 9 నుండి విధులకు హాజరవ్వాలని అన్నారు. విధులకు ఆలస్యంగా వచ్చినా, గైర్హాజర్ అయినా ఉపేక్షించేది లేదని అన్నారు. విద్యార్థులకు టెక్స్ట్ పుస్తకాలు, సానిటైజర్ ల పంపిణీ, మిడ్ డే మీల్ సమాచారం తదితర అంశాలు పరిశీలించినట్లు తెలిపారు.

### డీఎస్సీ అభ్యర్థుల దీక్షకు
## తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు పోస్టింగ్స్ వెంటనే ఇవ్వాలి
### లేదా న్యాయ పోరాటం చేస్తాం : మాజీ మంత్రి కిడారీ శ్రావణ్ కుమార్



పాడేరు : పాడేరు ఐటీడీఏ ముందు గత 16 రోజులుగా దీక్ష చేస్తున్నా 2008 డీఎస్సీ లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు దీక్షకు సంపూర్ణ మద్దతు ఇస్తూ దీక్షలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి దీక్షలో కూర్చోవడం జరిగింది ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మీరు చేస్తున్నా ఈ దీక్ష మన్యాయపరమైనాది మీకు కచ్చితంగా ఉపాధ్యాయ పోస్టులు ఇవావల్సిందేనాని అధికారులు ప్రభుత్వం స్పందించకపోతే న్యాయ స్థానంలో వెళ్లి అయిన మీ సమస్యకు పరిష్కారం చేసుకుందామని న్యాయం జరిగే వరకు పోరాటన్ని కొనసాగించాలని ఈ విషయం పై పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళతానని అన్నారు.

ఈ దీక్షకు మద్దతుగా పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పార్టీ నాయకులు జ్ఞానేశ్వరి,రాము, శాస్త్రీ బాబు, బుర్జ లక్ష్మి, కొండయ్య, దొన్నుదొర, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి, బాకురు వెంకటరమణ రాజు, టీడీపీ నాయకులు శ్యామ్, కామేశ్వరరావు, కూడ వెంకటరావు,శశి భూసన్ టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో నీటి సౌకర్యం



అచ్యుతాపురం : మండలంలో మడుతూరు గ్రామం జగనన్న కాలనీలో నీటి సౌకర్యం ఏర్పాటుకు సర్పంచ్, వైసీపీ నాయకులు శుక్రవారం జెసిబితో పనులు ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోటూరు సంజీవ్, వైసీపీ నాయకులు తోట వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు ఆదేశాలుతో జగనన్న కాలనీలో మౌళిక వసతుల కల్పనలో బాగంగా లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం చేపట్టేందుకు నీటి సౌకర్యానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పప్పల రాము, జె.శివ, ఎస్.చిన్ను, మోటూరు రమణ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి బీసీ వర్గాల, మహిళల పక్షపాతిగా మరొకసారి నిరూపించుకున్నారు
### నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు అప్పలకొండమ్మ, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడు



విశాఖపట్నం : ముఖ్యమంత్రి బీసీ వర్గాల, మహిళల పక్షపాతిగా మరొకసారి నిరూపించుకున్నారని ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు అప్పలకొండమ్మ, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడులు కొనియాడారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్పొరేషన్ల ను బీసీలకు, మహిళలకు కేటాయించి వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించు కున్నారన్నారు. ఎంతో కీలకమైన వీ ఎమ్ ఆర్డీఏ ఛైర్మన్ పదవిని సమర్ధురాలైన అక్కరమాని విజయనిర్మల కేటాయించి విశాఖ అభివృద్ధిలో మహిళల పాత్రపై జగన్ మోహన్ రెడ్డి తన ఉద్దేశాన్ని తెలియ చేశారన్నారు.రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం పాటు పడుతున్న జగన్ మోహన్ రెడ్డి, ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యనేత విజయ సాయి రెడ్డిలకు బీ సీలు, మహిళలు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. నాగ వంశీయు లకు మరొక చైర్మన్ పదవినిచ్చి గౌరవించినందుకు జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దివంగత నేత వై ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల హర్షధ్వానాల మధ్య పాలాభిషేకం నిర్వహించారు. వీఎమ్ఆర్డీఏ చైర్మన్ గా నియమితురాలైన అక్కరమాని విజయనిర్మల తో బొడ్డు అప్పలకొండమ్మ,బొడ్డు అప్పలనాయుడు దంపతులు కేక్ కట్ చేయించి అభినందనలు తెలిపారు.

# విశాఖపట్నం-అరకు టూర్ ఐఆర్‌సీటీసీ ప్రకటించిన ప్యాకేజీ వివరాలు



అనంతగిరి : అరకు వెళ్లాలనుకునే పర్యాటకులకు శుభవార్త. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్- ఐఆర్‌సీటీసీ టూర్ ప్యాకేజీ ప్రకటించింది. విశాఖపట్నం నుంచి అరకు టూర్ ప్లాన్ చేసుకునేవారికి ఈ ప్యాకేజీ ఉపయోగ పడుతుంది. వైజాగ్-అరకు హాలిడే ప్యాకేజీ పేరుతో ఈ ప్యాకేజీ అందుబాటులో ఉంది. ఇది 2 రాత్రులు, 3 రోజుల టూర్ ప్యాకేజీ ఇది. హైదరాబాద్ లేదా ఇతర ప్రాంతాల నుంచి వైజాగ్ వచ్చిన వారు అరకు వెళ్లాలనుకుంటే ఈ టూర్ ప్యాకేజీ బుక్ చేసుకోవచ్చు. టూరిస్టులు విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్, రైల్వేస్టేషన్, బస్టాండ్ చేరుకున్న తర్వాత టూర్ ప్యాకేజీ మొదలవుతుంది. ఈ ప్యాకేజీలో వైజాగ్, అరకులోని పర్యాటక ప్రాంతాలు కవర్ అవుతాయి. ఈ ప్యాకేజీ ప్రతీ రోజు అందుబాటులో ఉంటుంది.

**ఈ టూర్ ఎలా కొనసాగుతుందో తెలుసుకోండి.**

1 : పర్యాటకులను వైజాగ్ ఎయిర్‌పోర్ట్, రైల్వేస్టేషన్, బస్టాండ్ దగ్గర ఐఆర్‌సీటీసీ సిబ్బంది రిసీవ్ చేసుకుంటారు. ఆ తర్వాత తోట్లకొండ బుద్ధిస్ట్ కాంప్లెక్స్, రామానాయుడు ఫిలిమ్ స్టూడియో, రుషికొండ బీచ్ సందర్శించొచ్చు. మధ్యాహ్న భోజనం తర్వాత కైలాసగిరి, సబ్‌మెరైన్ మ్యూజియం, బీచ్ రోడ్, ఫిషింగ్ హార్బర్ సందర్శించొచ్చు. రాత్రికి విశాఖపట్నంలోనే బస చేయాలి.

రెండో రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత అరకు బయల్దేరాలి. దారిలో తైడా జంగిల్ బెల్స్, పద్మాపురం గార్డెన్స్, ట్రైబల్ మ్యూజియం సందర్శించాలి.

మధ్యాహ్న భోజనం తర్వాత అనంతగిరి కాఫీ ప్లాంటేషన్, గాలికొండ వ్యూ పాయింట్, బొర్రా కేవ్స్ సందర్శించొచ్చు. సాయంత్రం తిరిగి విశాఖపట్నం బయల్దేరాలి. రాత్రికి విశాఖపట్నంలోనే బస చేయాలి.

మూడో రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత పర్యాటకులను విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్, రైల్వేస్టేషన్, బస్టాండ్ దగ్గర డ్రాప్ చేస్తారు. దీంతో టూర్ ముగుస్తుంది. ఐఆర్‌సీటీసీ వైజాగ్-అరకు హాలిడే ప్యాకేజీ ప్రారంభ ధర రూ.6,160. ఇది ట్రిపుల్ ఆక్యుపెన్సీ ధర. డబుల్ ఆక్యుపెన్సీకి రూ.8610, సింగిల్ ఆక్యుపెన్సీకి రూ.15,730 చెల్లించాలి. టూర్ ప్యాకేజీలో విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్, రైల్వేస్టేషన్, బస్టాండ్ నుంచి పికప్ అండ్ డ్రాప్, రెండు రాత్రులు విశాఖపట్నంలో బస, బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్, ఏసీ వాహనంలో సైట్ సీయింగ్, ఇన్స్యూరెన్స్ కవర్ అవుతాయి. ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన మరిన్ని వివరాల కోసం, ప్యాకేజీ బుక్ చేయడానికి https://www.irctctourism.com వెబ్‌సైట్ చూడండి.

### అడవివరం లో పలు సమస్యలపై
# కమిషనర్ సృజనకు పివి వినతి



సింహాచలం : 98 వ వార్డు అడవివరం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వార్డు కార్పొరేటర్ పిసిని వరహా నరసింహం జివియంసి కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం కమిషనర్ సృజన ను కలిసి సింహ చలం రామాలయం వీధిలో వున్న నేలభావి పైకప్పు, అక్కడ నిరుపయోగంగా వున్న వాటర్ టాంకు వలన ప్రజలకు ప్రమాదమని, దాన్ని తొలగించాలని కోరారు. లండ గరువు, హరి హర నంద మూరి నగర్లో ప్రజలకు మంచి నీటి కులయిల సౌకర్యం కల్పించాలని అభ్యర్ధన చేశారు. డా సృజన సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ పీవీ నరసింహం తెలిపారు.

# 38వవార్డు మురికివాడల్లో ఎమ్మెల్యే వాసుపల్లి పర్యటన



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ 38వ వార్డు సోల్జర్ పేట, పప్పుల వీధి, గాంధీ బొమ్మ ఏరియా లలో ఒకప్పుడు ఆంగ్లో-ఇండియన్స్ నివసించే పురాతన బిల్డింగ్స్ శిథిలావస్థకు చేరిన కారణంగా అందులోంచి విషసర్పాలు వలన అక్కడ ప్రజల భయభ్రాంతులకు గురౌతున్నారని ఒక మెస్సేజ్ ద్వారా తెలియజేయగానే వెంటనే స్పందించి, పరిశీలించిన తదుపరి త్వరితగతిన క్లియర్ చేయాలని జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. తదుపరి వార్డ్ లో సోల్జర్స్ పేట లో యూ.జి.డి సమస్యలు గురుంచి వాటర్ సప్లై ఏఇ వాసుదేవన్ &అధికారులతో మాట్లాడారు సమస్య వెంటనే పరిష్కరం అయే విధంగా ఆదేశించారు. మరియు ఈ వార్డ్ లో ఉన్న లిగాంధీ బొమ్మ శిథిలా వస్తులోలి ఉండటం చూసి దానిని కూడా మరమ్మతులు చేయించి పూర్వవైభవం తేవాలని సివిల్ డిఇఇ సత్యనారాయణ, ఏఇ కిరణ్ లకు ఆదేశించారు. మరియు వార్డ్ లో ఉన్న సచివాలయం 194ను పర్యటించి అక్కడ ఉన్న అధికారులతో మాట్లాడి అక్కడ ప్రజలు ఏ సమస్యలు కోసం వచ్చిన వెంటనే సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మరియు సచివాలయంపై మొదటి అంతస్తు లో మత్స్యకారుల కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అధికారులను కోరారు. అదేవిధంగా టౌన్ హాల్ రోడ్ లో ఎలక్ట్రికల్ సమస్యలు ,రోడ్ సమస్యల గురుంచి అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పర్యటనలో మన ఎమ్మెల్యేతో పాటు 38 వార్డ్ నాయకులు వార్డ్ ప్రెసిడెంట్ సన్యాసి రావు, టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బెహరా వెంకటరత్నం, కడియం ప్రసాద్, గుజరాపు రవి మరియు యూత్ ప్రెసిడెంట్ ఉమ్మడి సుధాకర్, సురేష్, కొల్లి సింహాచలం, వాసుపల్లి ఫాలోయర్స్ టీమ్ మెంబర్స్, వైస్సార్సీపీ నాయకులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు ఏరువాక నగదు పంపిణీ

మాకవరపాలెం: మాకవరపాలెం మండలం జంగాలపల్లిలో పాడి రైతులకు విశాఖ డెయిరీ డైరెక్టర్ సూర్యనారాయణ ఏరువాక నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెయిరీకి పాలుపోసే 156 మంది రైతులకు రూ.3.52 లక్షలను అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సత్యనారాయణ, సూపర్‌వైజర్ సతీష్, పాల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, దేముడు పాల్గొన్నారు.




GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

VIZAG ...ahead

స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ

Total No of Tenders :2 | Date: 17.07.2021

| S. No | Tender Notice No. | No of Works | Value of Works (ECV) | Down Loading Starting Date | Down Loading Ending Date | Last Date of Bid submission | Date of opening of Tender | Contact Phone No |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 'e' Procurement Tender Notice No.19/ 2021-22/EE-I(WS)/DB-I Dt:16-07-2021 | 2 Nos | Rs. 17.61 Lakhs | 17-07-2021 | 26-07-2021 @ 03.00 PM | 26-07-2021 @ 04.00 PM | 26-07-2021 @ 05.00 PM | 99515 32875 |
| 2 | 'e' Procurement Tender Notice No.23/ 2021-22/SE(W)/EE-V(B)/ DB Dt:15-07-2021 | 2 Nos | Rs. 87.61 Lakhs | 16-07-2021 @ 02.00 PM | 30-07-2021 @ 02.00 PM | 30-07-2021 @ 02.30 PM | 30-07-2021 @ 03.00 PM | 0891 2746302 |

Note: For any other details required in respect of above tender notice please contact concerned phone number before applying for tender schedules and visit vsp: @ www.apeprocurement.gov.in

For Commissioner

బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం

# విజయభాను సంపాదకీయం

## మనోనిగ్రహమే మహా సాధనం !

'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎవరూ వృథాగా కాలం వెళ్లబుచ్చకూడదన్నది' మన పూర్వీకుల సందేశం. నిరంతరాయంగా, ధర్మబద్ధంగా మన కర్తవ్యాలను నిర్వహిస్తూనే 'ఆత్మోద్ధరణ' దిశగా ప్రయాణించాలి. మళ్లీ మళ్లీ పుడుతూ చనిపోయే ('పునరపి జననం, పునరపి మరణం') కర్మబంధాలలో చిక్కుకొని అలమటించే పరిస్థితిని తెచ్చుకోకూడదు. ఈ మేరకు, 'విముక్తి (మోక్షం) కలిగించే తరుణోపాయాన్ని గీతాచార్యుడే మనకు సూచించాడు.

ఉద్ధరేదాత్మ నాత్మానం నాత్మానమవ సాదయేత్
ఆత్మైవ హ్యాత్మనోబంధుః ఆత్మైవ రిపురాత్మనః?
భగవద్గీత (6-5)

సంసార సాగరం నుంచి మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి. లోకంలో మనకు మనమే మిత్రులం, మనకు మనమే శత్రువులం. బయటి శత్రువులను సామదాన భేదదండోపాయాలతో జయించవచ్చు. కానీ, శరీరం లోపలి అంతశ్శత్రువులను జయించడం చాలా కష్టం. ముఖ్యంగా మనసును జయిస్తే అదే మంచి మిత్రుడౌతుంది. జయించలేకపోతే అదే మన పాలిట శత్రువువలె మారి, మనల్ని కుంగదీస్తుంది. మానవులకు అతిపెద్ద శత్రువులైన 'కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం' (అరిషడ్వర్గాలు) అనేవి మనలోనే ఉంటాయి. ఈ అంతర్గత శత్రువులు బాహ్యమైన వాటికన్నా ఎంతో హానికరమైనవి, నిర్దాక్షిణ్యమైనవి.

ఆత్మకు ఆత్మయే బంధువు, ఆత్మకు ఆత్మయే శత్రువు. ఎవరికి దాహమేస్తే వారే నీళ్లు తాగినట్లుగా ఎవరి సాధన వాళ్లే చేసుకోవాలి. ఎవరి జ్ఞానాన్ని వాళ్లే సంపాదించుకోవాలి. సద్గురువులను ఆశ్రయించి ధ్యానసాధన చేయాలి. గురు ముఖతఃగానీ, సద్గ్రంథాధ్యయనం వల్లగానీ ఆత్మజ్ఞానాన్ని పొందినవారే ఆత్మోద్ధరణ చేసుకోగలుగుతారు. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలిచినట్లు మనం ఏ విధమైన కర్మలు చేస్తుంటామో అదేవిధమైన ఫలితాలను పొందుతాం. గురువు, శాస్త్రం, దైవం కూడా చివరికి మన ఆత్మోద్ధరణకు దారి చూపేంతవరకే పరిమితం. మన కాళ్లతో మనమే నడిచినట్లు, మన కండ్లతో మనమే చూస్తున్నట్లు, మన ఆకలిని మనమే తీర్చుకుంటున్నట్లు మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి.

మనసు చంచలమైంది. ఒకవంక మంచిపనుల వైపు, మరొక వంక చెడు ఆకర్షణలవైపు అది లాగుతూ ఉంటుంది. ఇంద్రియ నిగ్రహాన్ని ప్రయత్న పూర్వకంగా సాధించిన మనిషి మహోన్నతుడవుతాడు. ఇంద్రియ వ్యామోహంలో చిక్కుకున్నవాడు పతితుడవుతాడు. దశకంఠుడైన రావణుడు పది రకాలుగా ఆలోచించేవాడట. అతని నాలుగు తలలు మంచివైపు ఉంటే, ఆరు తలలు చెడువైపు లాగేవట. ఇంద్రియ చాపల్యమే మనిషి పతనానికి హేతువవుతుందన్నది నిజం. కాంచనాన్నీ (బంగారం), గాజు ముక్కనీ సమానంగా చూడగలిగిన శ్రీ రామకృష్ణ పరమహంస లాంటి మహానుభావులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. వివేకం, వైరాగ్యం కలిగినవారే మనసును జయించగలుగుతారు. అలా, మనోనిగ్రహం కలిగినవానికే మనసు మిత్రునిలాగా మారిపోతుంది. తన ఆప్తమిత్రుడు, బాల్య స్నేహితుడైన శ్రీ కృష్ణుని ఏదో అడగాలనే కోరికతో కుచేలుడు వెళ్లినా, స్వామి దివ్యత్వాన్ని కండ్లారా చూశాక, ఏమీ కోరకుండానే వచ్చేస్తాడు. అడగకుండానే ఐష్టైశ్వర్యాలనూ ప్రసాదిస్తాడు శ్రీకృష్ణ పరంధాముడు. అనన్య స్నేహభక్తి కుచేలునిదైతే, ఆశ్రిత వత్సలత పరమాత్మ తత్త్వం.

మనిషి ఎల్లవేళలా ధర్మబద్ధమైన, సకల ప్రాణి హితమైన కర్మలనే ఆచరించాలి. మనం చేస్తున్న పనులెలాంటివో ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి. సాధనతో జ్ఞానాన్ని సమీకరించుకోవాలి. సృష్టిలోని ప్రతి ప్రాణినీ పరమాత్మ స్వరూపంగా చూస్తూ, ప్రేమభావంతో మెలగాలి. అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా నిరంతరం సత్కర్మాచరణలతో మనసును అదుపులో ఉంచుకోవాలి. నకారాత్మక మనోభావాల (నెగెటివ్ థాట్స్) ప్రభావం వల్లనే ఒత్తిడి, కోపం, విపరీత ధోరణులు, దీర్ఘకాలిక అనారోగ్యం వంటివి కలుగుతాయని మనస్తత్వ శాస్త్రవేత్తలూ అంటారు.

# కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో వెంకట సుబ్బయ్యకు డాక్టరేట్

## ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాదరెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధక విద్యార్థి దేశనముకుల వెంకట సుబ్బయ్యకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు, ఏయూవీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పర్యవేక్షణలో ' ఏ రీబస్ట్ పోస్ట్ ఏక్టివ్ డ్రైవింగ్ అసిస్టెన్స్ సిస్టమ్ విత్ ఏన్ ఇంట్యూటివ్ డ్రివెన్ సెంట్రిక్ డ్రౌజీనెస్ అలెర్టింగ్ మెకానిజం' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో వెంకట సుబ్బయ్యకు డాక్టరేట్ ఉత్తర్వులను అందజేసి అభినందించారు. వాహన చోదకులకు నిద్రలోకి జారుకుని ప్రమాదాలకు గురవకుండా ఉండటానికి ముందస్థు హెచ్చరిక అందించే సాంకేతికతను అభివృద్ధి చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభిచింది. మెషీల్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ సాంకేతికతలను ఉపయోగించి పరిశోధన సాగించారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం : సచివాలయాల కార్యదర్శులు అందరూ ప్రతీ రోజూ సంబంధిత సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన అన్నారు. శనివారం, 24, 41, 42వార్డులలో 138, 139, 233, 234 నంబర్లుగల చైతన్య నగర్, పాత రేసపువాని పాలెం, సుబ్బలక్ష్మి నగర్ సచివాలయాలను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సచివాలయాల తనుఖీలో కమిషనర్ మాట్లాడుతూ, ప్రతీ సచివాలయంలో సంక్షేమ పథకాల పోస్టర్లు, సంబంధిత లబ్దిదారుల జాబితాలను ఎప్పటికప్పుడు ప్రజలు తెలుసుకొనుటకు వీలుగా డిస్ప్లే చేయాలన్నారు. సచివాలయాలను సంబంధిత వార్డులలో మాత్రమే ఉండేటట్లు ఏర్పాటు చేయాలని జోన్-3,5 జోనల్ కమిషనర్లను కమిషనర్ ఆదేశించారు. అనంతరం, సచివాలయంలో సంబంధిత సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. వార్డు కార్యదర్శులు బయటకి వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్లో సంబంధిత వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు. అదే వివరాలను రోజు వారీ డైరీలో కూడా నమోదు చేయాలన్నారు. సచివాలయంలో సంబంధిత అన్ని రిజిస్టర్లను కమిషనర్ తనిఖీ చేశారు. శానిటేషన్ యూజర్ చార్జీలు ఏ విధంగా వసూలు చేస్తున్నారని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల కార్యదర్శులందరూ సమయ పాలన పాటించాలన్నారు. ప్రతీ రోజూ విధిగా మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు అందరు కార్యదర్శులు సచివాలయాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా విధులు నిర్వహించాలన్నారు. సచివాలయాలలో మ్యాపింగ్ కాని ఇండ్లను గుర్తించి వెంటనే మ్యాపింగ్ చేయవలసినదిగా కమిషనర్ ఆదేశించారు. మ్యాపింగ్ కాని ఇళ్ళు అంటూ ఏమీ ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో 3, 5 జోనల్ కమిషనర్లు శివప్రసాద్, మల్లయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జూపూడి ప్రభాకర్ కి

## ఏపీ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్ వెల్ఫేర్ అసోసియేషన్ అభినందనలు



విశాఖపట్నం : జూపూడి ప్రభాకర్ కి క్యాబినెట్ హెూదా లో సోషల్ జస్టిస్ అడ్వైజర్ గా పోర్ట్ పోలియో ఇచ్చిన నేపథ్యంలో ఏపీ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ ప్రెసిడెంట్ రంగయ్య, స్టేట్ మహిళా అడ్వైజర్ జ్ఞాన వేణి కుంచె,జిల్లా అడ్వైజర్ సందీప్ ఈడ,జిల్లా ప్రెసిడెంట్ యజ్జల విజయ్ కుమార్ సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సోషల్ జస్టిస్ చేస్తానని తెలియజేశారు

## కవి సమయం

# తెలుగు భాష

ప్రేమ చూపు మాటలతో తెలుగు భాష
తెనుగు పదాలల్లికతో చనువులాట
తేట తెలుగు కదలికలు నదములుగ
తెలుగువారి నోట పదములు బాగ.
ప్రతి యింట వారు ఆరాధన తెలుగు తల్లిని
ప్రతి ఊరువారు భాషించే తెలుగు భాషని
రాత - మాట- పాటలు తెలుగు కళలుగ
తోరణాలు తోవలు - తెలుగు ముంగిట.
శ్రీ కృష్ణ దేవరాయ తెలుగు సేవ
మొల్లరాతలో తెలుగు మధురం
భావకవిత స్వరాలు దేవులపల్లి
తెలుగుపాట తీపిదనం సి.నా.రె.
కూడికతో అక్షరాలు కుమ్మరించి
కలంపట్టి చేతితో అక్షరపట్టి
రాతిని మలిచి ప్రాణం పోసే
అమరశిల్పి జక్కన చార్య.
అచ్చ తెలుగు రూపకాలు
రంగుల తైలం
కుంచునుండి జారాడె బొమ్మల రూపం

రచన: మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

మాసం : ఆషాడ; తిథి : నవమి రా.9.55; స్వాతి రా.10.33; వ.ఉ.6.48 వరకు వ.తె.3.46ల 5.15 — ఆదివారం 18-07-2021

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** : పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిధునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలో చనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించి నంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవ కాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగి స్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయ వాదులతో సంప్రదింపుల ు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరి స్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడి టర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

# భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

## సంకీర్తన



శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజ నాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడ్కై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అద ృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడ్కైన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నిం చారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించ లేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్ స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్త్కైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగు తుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

PLOTS FOR SALE
CONTACT FOR VUDA APPROVAL PLOTS
Visakhapatnam to 40km - with Gated - Community
U.V.RAMANA
9885788083

## నేడు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : భీమునిపట్నం చిన్న బజార్ ,కలిగొట్ల వీధిలో ఉన్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు ఉదయం 9నుండి 12.30వరకు అనుభవజ్ఞులైన వైద్యులు చే ఈ మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు చెప్పారు. భీమునిపట్నం పరిసరాల్లో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఆయన కోరారు.

## హుకుంపేట లో వెలుగు వి.ఓ.ఏల దీక్షలు విజయవంతం



హుకుంపేట : వెలుగు ఐకెపి శాఖలో పనిచేస్తున్న విఓఏ లు తమ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ మండల వెలుగు కార్యాలయం వద్ద టెంట్ ఏర్పాటు చేసి దీక్షలు కొనసాగు తున్నాయి.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సుడిపల్లి కొండల రావు, విఓఏ అధ్యక్ష, కార్యదర్సు లు పోతురాజు నాయుడు,జీ దిల్లేశ్ లు మాట్లాడుతూ వెలుగు విఓఏ ల ను ఇబ్బందులు పాలుజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అనేక నిర్ణయాలు చేసింది.అందులో భాగంగా గ్రేడింగ్, విధానం, వయోపరిమితి 45 ఏళ్ళుకాల పరిమితి ఉంటే తొలగిస్తామనడం దారుణమని అన్నారు.15 ఏళ్ల నుండి పనిచేస్తూ కనీస వేతనం నోచుకోక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్రేడింగ్, కాలపరిమితి ఉండరాదని,కనీస వేతనం రూ 21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో వీఓఏ నేతలు పోతూరాజు నాయుడు, జీ.దిల్లేశ్, భీమామిత్ర నాగేశ్వర్‌రావు, రత్నకుమారి, హేమలత, నీలవేణి, గోవింద్, కె.మోహన్, వేణుగోపాల్, అప్పలరాజు, బాబూ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ మానవ హక్కుల యోధుడు క్యాథెలిక్ పూజారి ఫాదర్ స్టాన్‌స్వామి కి సీఆర్ఐ నివాళులు

విశాఖపట్నం : ఆదివాసీ మానవ హక్కుల యోధుడు, క్యాథెలిక్ పూజారి ఫాదర్ స్టాన్‌స్వామి కి సీఆర్ఐ విశాఖపట్నం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. శనివారం విశాఖలో జరిగిన కార్యక్రమానికి ఆర్చిబిషప్ రెవరెండ్ డాక్టర్ మల్లవరపు ప్రకాష్ ముఖ్యఅతిధిగా హాజరై ఫాదర్ స్టాన్ స్వామి గురించి వివరించారు.ముందుగా ఫాదర్ స్టాన్ స్వామి జీవిత చరిత్రను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఫాదర్ ఆర్జి ప్రకాష్ స్వాగతంతో మొదలైన కార్యక్రమంలో ఫాదర్ స్టాన్ స్వామి మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు.డాక్టర్ మల్లవరపు ప్రకాష్ మాట్లాడుతూ ధైర్యశాలి,పట్టుదలకలిగిన దయామూర్తి, సామజిక కార్యకర్త మరియు మానవహక్కుల యోధుని పోగొట్టుకోవడం భారతదేశంలో ఉన్న మొత్తం క్రైస్తవ సంఘానికి తీరని లోటన్నారు. ప్రేమ, దయ, సమానత్వం, న్యాయం,సత్యం మరియు శాంతి కోసం అయన అలుపెరగని పోరాటం చేసారని తెలిపారు.యేసు ప్రభువుపైన మరియు పేదలపైనా ఫాదర్ స్టాన్ స్వామి అపారమైన ప్రేమ కలిగి ఉండే వారన్నారు. ఫాదర్ స్టాన్ స్వామి కుటుంబ సభ్యులు, భారతదేశం లోని జెనుయేట్ సమాజం,స్నేహితుల విషాదంలో తాముకూడా పాలుపంచుకుంటున్నామని డాక్టర్ మల్లవరపు ప్రకాష్ తెలిపారు. ఫాదర్ జాన్ ప్రకాష్, సీఆర్ఐ అధ్యక్షుడు జాకబ్ రెడ్డి, ఉపాధ్య క్షురాలు సిస్టర్ నిర్మల తదితరుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్య క్రమానికి అధిక సంఖ్యలో క్రైస్తవ ఫాదర్ లు, సిస్టర్ లు, నన్ లు పాల్గొన్నారు.

## బిల్లు అచ్చయమ్మ మృతికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన

### 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : అచ్చయమ్మ గత కొంత కాలంగా అనారోగ్యం కారణంగా తీవ్రమైన ఆరోగ్య ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. శనివారం ఆమె శివైక్యం అయ్యారని సమాచారం తెలిసి 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు వెంటనే స్పందించి వారి కుటుంబ సభ్యులకు స్థానిక పెద్దలు వెంకట లక్ష్మి ప్రమేయం తో అచ్చ యమ్మ కూతురు సీతమ్మ కి ప్రగాఢ సాను భూతిని తెలిపారు. అలాగే వీఎంఆర్ ఫౌండే షన్ ద్వారా మన కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఆర్థిక సహాయం అందించారు.

## సేంద్రియ ఎరువులతో మేలైన దిగుబడులు

- గ్రామ గ్రామాన రైతు చైతన్య యాత్రలు
- రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు



దేవరాపల్లి : రైతులు పంటల సాగులో సేంద్రియ ఎరువులు వాడటం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి ఎం.వి.ఎస్. చలం పేర్కొ న్నారు. మండలంలోని ఏ. కొత్తపల్లి, పెదనంది పల్లి గ్రామాలలో శనివారం రైతు భరోసా చైతన్య యాత్రను నిర్వహించారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, జీవామృతం, కషాయం, ఘనామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, తదితర వాటి గురించి రైతులకు వివరించారు. రైతులు తాము సాగు చేసిన పంటలు వివరా లను ఈ-క్రాఫ్ లో నమోదు చేయించుకోవాలి అన్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలు ద్వారా వరి విత్తనాలను సరఫరా చేయడం జరిగిందని విత్తన శుద్ధి తో వరి విత్తనాలను నారుమళ్లు కట్టి వేసినట్లయితే తెగుళ్ళను నివారించవచ్చా అని తెలిపారు. నారుమడి చేసుకునే విధానం, విత్తనశుద్ధి పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమాలలో ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకట రమణ, ఉప సర్పంచ్ పి.సరు నాయుడు, పెదనందిపల్లి, ఏ. కొత్తపల్లి, సచి వాలయ సిబ్బంది వలంటీర్లు, రైతులు తది తరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నరసాపురంలో భూకబ్జా పై చోడవరం ఎమ్మార్వో కు ఫిర్యాదు



చోడవరం తాసిల్దార్, స్పెషల్ ఆఫీసర్ ,అసిస్టెంట్ కలెక్టర్ ఫిర్యాదు చేస్తున్న బాధితుడు కోరుబిల్లి కిరణ్ సంతోష్ కుమార్

చోడవరం : మండలం లోని నర్సాపురం జంక్షన్ పెట్రోల్ బంకు సమీపంలో గల సర్వే నెంబర్ 96-10 ఏ లో గల 10 సెంట్ల భూమి రికార్డు లను ఫోర్జరీ చేసి నర్సాపురం గ్రామానికి చెందిన మహిళ విక్రయించేందుకు ప్రయత్ని స్తున్నట్లు అనకాపల్లి కి చెందిన బాధితులు కోరు బిల్లి కిరణ్ సంతోష్ కుమార్ చేసినట్లు తెలిపారు. భూ కబ్జా కు సంబంధించిన పూర్తి వివరాలను చోడవరం ఎమ్మార్వో, స్పెషల్ ఆఫీసర్ అసిస్టెంట్ కలెక్టర్ కు, లకు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు.

## పరశురామావతారం లో జగన్నాధస్వామి



భీమునిపట్నం : ఇంద్ర జమనం మందిరంలో జగన్నాధ స్వామి కళ్యాణ రదోత్సవ మహోత్సవాలలో బాగంగా స్వామి వారు శని వారం పరశురామావతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానార్చకులు రొంపిచర్ల సింగారాచార్యులు, అర్చకులు వర ప్రసాదాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని పరశురామావతార రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి భక్తులకి దర్శనం కల్పించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పెందుర్తి జన సైనికులు



పరవాడ : పరవాడ మండలము వాడ చీపురు పల్లి గ్రామానికి చెందిన కూండ్రపు నాయుడు బాబు ఇటీవలే కరోనా మహమ్మారితో మరణిం చడము జరిగింది. ఈయన కుటుం బాన్ని శనివారము పెందుర్తి నియోజక వర్గంలో గల జనసైనికులో పరామర్శించి అయన కుటుం బానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామనీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రావాడ సర్పంచ్ మోటూరు సన్యాశినాయుడు, సర్వసిద్ధి సన్యాశి రాజు, అర్జిల్లిఅప్పలరాజు, మామిడిశంకర్ రావు, పార్వతి, మహేష్, శ్రీకాంత్ ,శ్రీను, నాగు, ముత్యాలు, చందు, దుర్గారావు పాల్గొన్నారు.

## సతీ సమేతంగా అప్పన్న ను దర్శించుకున్న మంత్రి అవంతీ



సింహాచలం : శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామివారిని దర్శించుకున్న మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు (అవంతి శ్రీనివాస్) సతీ సమేతంగా వచ్చిన ఆయనకు దేవస్థానం ఈఓ సూర్యకళ డీఈఓ సూజత ఏఈఓ రాఘవ కుమార్ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శన భాగ్యం, వేద ఆశీర్వాదం, ప్రసాదాలను అందించారు. కప్ప స్థంభాన్ని మొక్కుతూ స్వామివారి సేవలో మంత్రి అవంతి శ్రీనివాస్ తరించారు. ప్రజలకు ఆయు రారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థనలు చేశారు. మంత్రితో ఈఓ ఆలయ అధి కారులు పలు అభివృద్ధి పనులపై చర్చించారు. కరోనా సమస్య పోవడానికి, ప్రజల ఆయు రారోగ్యాల కోసం నరసింహ హెూమాలు చేయా లని మంత్రి సూచించారు. ప్రభుత్వ ఇమేజ్ డ్యామేజ్ చేయడానికి సంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీయడానికి వీడియో మార్ఫిం గులు లాంటివి చేస్తే ఊరుకోబోమని మంత్రి హెచ్చ రించారు. ప్రభుత్వానికి అన్ని మతాలూ సమాన మేనని సంప్రదాయాలను కాపాడాలని పిలుపు నిచ్చారు.

## పరవాడలో 83 మందికి కరోనా టీకా



పరవాడ : పరవాడ పిహెచ్ సిలో 83మందికీ కరోనా టీకా వేసామనీ పరవాడ వైద్యాదికారి డాక్టర్ రంజిత్ తెలిపారు. అనంతరము అయన మాట్లా డుతూ ప్రతిఒక్కరు తప్పని సరిగా మాస్కుదరించాలిఅని, సానిటైజేషన్ వాడాలి అన్నారు. కరోనా కేసులు తగ్గుముఖం పడతున్న వేళ అందరూ జాగ్రత్తగా ఉండాలి అన్నారు. భౌతిక దూరము తప్పనిసరిగా పాటించాలి అని కోరారు.

## అర్హులందరికి ఇంటి పట్టాలు

### సర్పంచ్ కూండ్రపు వి.కె.వెంకునాయుడు



అచ్యుతాపురం : ఎమ్మెల్యే యు.వి.రమణ మూర్తిరాజు సహకారంతో అర్హులైన నిరు పేదలకు ఇంటి పట్టాలు పంపిణి చేసేందుకు కృషి చేస్తానని సర్పంచ్ కూండ్రపు విమల కుమారి వెంకు నాయుడు అన్నారు. శనివారం గ్రామ సచి వాలయంలో ముగ్గురు నిరుపేదలకు సర్పంచ్ చేతులు మీదు గా ఇంటి పట్టాలు పంపిణి చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి నిరుపేదల సొంతింటి కల నెర వేరుస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రవి తదితరులు ఉన్నారు.

## సకాలంలో పూలగరువు కు విద్యుత్ పునరుద్ధరణ

- హర్షం వ్యక్తం చేసిన గిరిజనులు



దేవరాపల్లి : మండలంలోని వాలాబు పంచాయతీ శివారు పూలగరువు గ్రామానికి గత వారం రోజులుగా విద్యుత్ సదుపాయం లేదని శుక్రవారం ట్రాన్స్కో ఏఈ కార్యాలయం వద్ద సిపిఎం నాయకుల ఆధ్వ ర్యంలో జరిగిన ధర్నా కార్య క్రమానికి స్పందించిన ట్రాన్స్కో ఏఈ కే. శంకరరావు ఆ గిరిజన గ్రామానికి శనివారం ప్రత్యేక ట్రాన్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ఆ గ్రామానికి విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధ రించారు. ఈ సందర్భంగా గిరి జనులు విద్యుత్ శాఖ అధి కారులకు అభినందనలు తెలియజేశారు.

## అంకిత భావంతో సేవలు అందించాలి

### రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్




ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యా లయం ఉన్నతిని కాంక్షిస్తూ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ మానవ వన రుల అభివృద్ధి కేంద్రంలో నిర్వ హించిన బోధనేతర ఉద్యోగుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ సంస్థ కోసం సమిష్టిగా పనిచేయడం ఎంతో అవసరమన్నారు. సంస్థ ప్రగతిని వ్యక్తిగత ప్రగతిగా భావించాలని సూచించారు. కేవలం అధికారులుతో వర్సిటీ అభివృద్ధి సాధ్యపడదని, క్రింది స్థాయిలో పనిచేసే ఉద్యోగి పనితీరు సైతం ఎంతో ప్రభావం చూపు తుందన్నారు. ఇటీవల ఇంజనీరింగ్ ఫలితాలను కేవలం నాలుగు రోజుల్లో విడుదల చేయడం సాధ్యపడిందని, దీనికి బోధనేతర సిబ్బంది అందించిన సహకారం సైతం ఎంతో కీలకంగా నిలచిందన్నారు. ఏయూ ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురు షోత్తం మాట్లాడుతూ డిజిటల్ యుగంలో మనం పయనిస్తున్నామన్నారు.

దీనికి ఉపయుక్తంగా నిలుపుకుంటూ ముందుకు సాగడం ఎంతో అవసరమన్నారు. వర్తమాన సాంకేతిక ప్రగతిని అందిపుచ్చుకునే దిశగా ఉద్యోగులు కృషిచేయాలన్నారు. కార్య క్రమంలో హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి టీచర్ల సమస్యల పరిష్కారం కోరుతూ జివియంసి అడిషనల్ కమిషనర్ సన్యాసిరావు ని కలిసిన ఏపీఎంటిఎఫ్ నాయకులు

భీమునిపట్నం : ఏపీ ఎంటిఎఫ్ విశాఖ జిల్లా యూనిట్ తరుపున, జీవిఎంసి టీచర్స్ యొక్క సమస్యల పరిష్కారం కోరుతూ జీవిఎంసి అడిషనల్ కమిషనర్ వి.సన్యాసిరావు ని కలిసి పదోన్నతులు/బదిలీలు కల్పించక పోవడం వలన వున్న ఇబ్బందులు, ముఖ్యంగా 610 జీఓ విషయమై తీసుకోవలసిన చర్యలు, ఈహెచ్ఎస్ విషయమై వున్న సాంకేతిక సమస్యలు, పిఎఫ్ అకౌంట్ విషయమై జరుగుతున్న నష్టం, డి ఎ. బకాయిలు, పదవీ విరమణ పొందిన టీచర్స్ కు ఎదురవుతున్న సమస్యలు, రద్దు చేయవలసిన డెప్యూటేషన్స్, తాత్కాలిక ప్రాతిపదిక చేసిన సర్ధుబాటు విషయమై టీచర్స్ కు ఎదురవుతున్న సమస్యలు, 151 మంది విద్యార్థులు పై బడిన ప్రాథమిక పాఠశాల కు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం. పోస్టుల మంజూరు, భాషా పండితుల పదోన్నతుల్లో పాఠశాల విద్య శాఖ ఆదేశాల అనుసారం గా జవిఎంసి టీచర్స్ కు అవకాశం కల్పించడం పెరిగిన విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాల స్థాయి తో సంబంధం లేకుండా అవసరం ఐన సిబ్బంది ఏర్పాటు కు పాఠశాల ప్రారంభం నాటికి చర్యలు చేపట్టుట, స్పార్క్ ప్రోగ్రాం లో భాగంగా తరగతులు నిర్వహించిన టీచర్స్ కి చెల్లించవలసిన వేతనం బకాయిలు, నో బ్యాగ్ డే కార్యక్రమం లో భాగంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలు, సిపీటి ల నిర్వహణ లో భాగంగా కంప్యూటర్ ఆపరేటర్స్ కి చెల్లించవలసిన బకాయిలు, ఉన్నత పాఠశాలల లో పిజీఎం లు గా పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్స్ కి అదే పాఠశాల కు వున్న అవసరత బట్టి వారిని కంప్యూటర్ ఆపరేటర్స్ గా కొనసాగించుటకు పరిస్థితులలో ప్రతి ప్రాథమిక/ప్రాథమికోన్నత పాఠశాలలో వున్న కంప్యూటర్ ఆపరేటర్ యొక్క అవసరత దృష్ట్యా స్కూల్ కాంప్లెక్స్ ప్రామాణికత గా కంప్యూటర్ ఆపరేటర్ నియామకం ఏపీ ఎంటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రవి సిద్దార్థ ఆధ్వర్యంలో, విశాఖ జిల్లా అధ్యక్షులు పి. వి. ఎస్. చంద్ర రావు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.అమర్నాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.దుర్గ ప్రసాద్ చర్చించడం జరిగింది, ఈ విషయాలన్నిటి పై అడిషనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి వీలైన తొందరగా తగిన పరిష్కారం చేస్తామని చెప్పారు.

## లేటరేట్ ముసుగులో బాక్సైట్ తవ్వకాలు ఆపాలని ర్యాలీ

- ఐటిడిఎ ముందు టీడీపీ ధర్నా
- ఐటీడీఏ పీవో కు వినతి పత్రం ఇచ్చిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



పాడేరు : రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో లేటరైట్ ముసుగులో బాక్సైట్ తవ్వకాలు ఆపాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ పాడేరు ఐ.టి.డి.ఎ ముందు తెలుగుదేశం పార్టీ కామెంట్ ప్రధాన కార్యదర్శి కిడారి శ్రావణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో ఉన్న లేటరైట్ బాక్సైటు ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని కుట్రలో భాగంగా భాగంగానే విశాఖపట్నం జిల్లా పరిధిలో కాకుండా తూర్పుగోదావరి జిల్లా రౌతులపూడి మండలం రాఘవ పట్నం జలగం సిరిపురం మీదుగా విశాఖ జిల్లా నాతవరం మండలం సరుగుడు పంచాయతీ పరిధిలో బామీదికలుది క్వారీ వరకు ప్రభుత్వ నిధులతో రోడ్డు నిర్మించారు, అక్రమ లేటుగా వైద్యం కోసం 03.03 20 21న రహదారి నిర్మాణానికి 30 లక్షలు మంజూరు చేస్తూ 174 జారీ చేయడం నిజం కాదా? అని రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో లేటరైట్ తెల్లరాయి క్వారీల అనుమతులు రద్దు చేయాలని ఆదివాసుల అడవి జోలికొస్తే ప్రజల ఆగ్రహం తప్పదని గిరిజన ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్ర గవర్నర్ స్పందించాలని ఈ గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు బాక్సైట్ జోలికి రాను అని బాక్సైట్ కు నేను వ్యతిరేకం అని చెప్పి అధికారంలోకి వచ్చి ముసుగులో బాక్సైట్ తవ్వకాలు చేస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా రౌతులపూడి మండలం లో అదే జరుగుతుందని ఏజెన్సీ ప్రాంతంలో లేట్ రైట్ అనుమతులు ఎవరికీ ఇవ్వరాదని మందులు లేకుండా ఏజెన్సీలో తెల్లరాయి మరియు లేటరైట్ క్వారీలు ఉన్నాయని అధికారులు దృష్టి సారించి వెంటనే సీజ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అంతకుముందు బాక్సైట్ తవ్వకాలు రద్దు చేయాలి ముసుగులో తవ్వకాలు కాళీ గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని తో ఇదే కి చేరుకొని ఇదియే ధర్నా అనంతరం ఐటిడిఎ పిఓ ను కలిసి వినతి పత్రం శ్రావణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి టిడిపి నాయకులు బుర్ర నాగరాజు లక్ష్మణరావు చల్లంగి దొంగల్లో దొర బూర్జ లక్ష్మి శెట్టి లక్ష్మణుడు పాంగి శాస్త్రి బాబు కిలో బలరాం వెకిలి కొండయ్య నాగేశ్వరరావు అప్పారావు బుజ్జి బాబు ఆనంద్ సర్పంచులు బాకూరు వెంకటరమణ పాండురంగ స్వామి లక్ష్మణ్ శంకర్ సుబ్బారావు స్వామి తులసి రావు కామేశ్వరరావు భూసన్ నాయుడు శివ మధు నలిని కొండయ్య చిన్ని జగత్ రాయి భవాని రాము జ్ఞానేశ్వరి లక్ష్మయ్య చిట్టిబాబు పొట్టి బాలన్న సూర్యకాంతం అప్పలనాయుడు కల ప్రసాద్ మురళి వెంకట్రావు రామారావు బొద్ద శ్యామ్ మహేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్యాస్ లీక్‌తో వ్యాపించిన మంటలు



గొలుగొండ : గొలుగొండ మండలం కొత్త జోగుంపేట గ్రామం శనివారం బంగారు సూరుడమ్మ ఇంట్లో గ్యాస్ లీక్ కావడంతో మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న నర్సీపట్నం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేయడంలో పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## రోటరీజిల్లా -3020 రొటరేక్టు రిప్రజెంటేటివ్ గా గౌతమ్



విశాఖపట్నం : భారతదేశం యువ దేశం, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని రోటరీ క్లబ్ వాల్తేర్ అధ్యక్షుడు రోటేరియన్ కెఎస్ ఆర్ కె రాజు అన్నారు. రోటరీ క్లబ్ వాల్టెయిర్ యొక్క యువజన విభాగం రోటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ ఉత్సవం శనివారం ఆసీల్ మెట్టలో నున్న హెటల్ మేఘాలయ జరిగింది. ఈ కార్యక్రమంలో మఖ్య అతిధి గా విచ్చేసిన రొటేరియన్ కె ఎస్ ఆర్ కె రాజు ప్రసంగిస్తూ

రోటరీ క్లబ్ వాల్టెయిర్ యొక్క స్వర్ణోత్సవ వేడుకల సమయం అధ్యక్షుడిగా వ్యవహరించడం ఆనందంగా ఉందని అన్నారు, రోటరాక్ట్ సభ్యులు క్రమశిక్షణ మరియు అంకితభావంతో పని చేయాలని కోరారు. రొటరేక్టు రిప్రజెంటేటివ్ గా 2021-22 సంవత్సరానికి గాను యువజన నాయకుడుగా కాస్ట్ అకౌంటెంట్ రోటరాక్టర్ గౌతమ్ ను మరియు రోటరాక్టర్ మనోహర్ బొంతలను రోటరీ జిల్లా -3020 కార్యదర్శిగా ప్రమాణం చేయించారు.

రోటరీ జిల్లా -3020 గవర్నర్ ఎం. రామారావు ముఖ్యఅతిథిగా, జిల్లా రోటరాక్ట్ కమిటీ చైర్ టిఎల్ఎన్ మూర్తి ఈ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గౌరవ అతిథిగా హాజరయ్యారు.

కెఎస్ఆర్‌కె రాజు ఇతర కొత్త ఆఫీస్ బేరర్‌లతో కూడా ప్రమాణం చేయించారు.

## 29వ వార్డ్ లో జోన్ 4 కమిషనర్ వెంకటరమణ పర్యటన



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజక వర్గం 29వ వార్డ్ లో జోనల్ కమిషనర్ వెంకటరమణ వార్డ్ పర్యటన లో భాగంగా 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు పాల్గొని వార్డ్ యొక్క సమస్యలు తెలియ పరిచారు. ఊటగెడ్డ, వెంకటేశ్వర నగర్,కృష్ణా నగర్, శ్రీ రంగపురం ఏరియాలలో పర్యటించి అక్కడ సమస్యలు తెలుసుకుని వార్డ్ ని అభివృద్ధి పరిచే దిశగా ముందుకు వెళ్తూ ఎక్కడైనా సమ స్యలు ఉంటే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తూ ప్రస్తుతం ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశించారు. వార్డ్ లో డ్రైనేజి సమస్యలు,వాటర్ సమస్యలు, ఎలక్ట్రికల్ సమస్యలు పై అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు మాట్లాడుతూ వుటగెడ్డలో రహదారి నిర్మాణం కోసం జోనల్ కమిషనర్‌ని అభ్యరిస్తూ ఈ ప్రాంతంలో ఉన్న రజకులు రహదారి లేక చాలా ఇబ్బంది పడుతున్నారని తెలియ జేశారు. అలాగే వెంకటేశ్వరనగర్ లో ఉన్న కళ్యాణమండపం జీవీఎంసీ సచివాలయం కు కేటాయించింది. అక్కడ ప్రాంత వాసులు కళ్యాణమండపం లేక ఇబ్బంది పడుతున్నారు అని తెలియజేస్తూ సచివాలయం పైన అదనపు అంతస్తు నిర్మించి ఆ ప్రాంత వాసులకు కళ్యాణమండపం గా ఏర్పాటు చేయవల సిందిగా జోనల్ కమిషనర్ కు తెలియజేశారు. కమిషనర్ కూడా సానుకూలంగా స్పందిచారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ టౌన్ ప్లానింగ్,మరియు పారిశుధ్య,మరియు మంచినీటి సరఫరా అధికారులు సిబ్బంది, అలాగే వార్డ్ వైస్సార్సీపీ నాయకులు కండిపల్లి సతీష్ కుమార్, చోల్లంగి శేఖర్, బుల్లెట్ రవి,వెంకట్రావు, శేఖర్,బాబురావు, ఈశ్వర్, ఒమ్మి కిషోర్, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

గొలుగొండ : గొలుగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు చోట్ల గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో శనివారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేశారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన చోదకులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. వాహనాలు నడిపే వారు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. పరిమిత వేగంతో వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. రికార్డులు దగ్గర ఉండాలన్నారు.



వాహన తనిఖీలు చేస్తున్న దృశ్యం

## ఎక్సైజ్ నేరములపై సిఐ వెంకటలక్ష్మి సిబ్బందితో దాడులు



పెద్దాపురం : ఎక్సైజ్ నేరములపై సిఐ జి.వెంకటలక్ష్మి నాకు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు చేయగా పెద్దాపురం మండలం- దివిలి గ్రామనికీ చెందిన రాయుడు వీర కనకలక్ష్మి 5 లీ॥, గండేపల్లి మండలం -గండేపల్లి గ్రామనికి చెందిన పాలిక నూకరాజు 20 లీ॥ మరియు హెూండా యాక్టివా స్కూటీ, రంగంపేట మండలం -మర్రిపుడిగ్రామంలో వాసంశెట్టి గోవిందు కి చెందిన 600 లీటర్లు బెల్లపు ఊటనీ ధ్వంసం చేసి, మొత్తం 25 లీ సారా స్వాధీనం చేసుకోవడంమైనది. హెూండా యాక్టీవ స్కూటీ ని సీజ్ చేయడమైనది.. మరియు ఆబ్స్కాండెడ్ ముద్దాయి పెద్దాపురం మండలం జై తిమ్మాపురం గ్రామానికి చెందిన దొడ్డు చక్రయ్యని అరెస్టు చేయడమైంది. నిందుతులని కోర్టున హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం అయినది.

## వీధి కుళాయిలను ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం : నగరంలో ప్రజల దాహార్తి దృష్ట్యా వీధి కుళాయిలను ప్రజలకు అందుబాటులో జివిఎంసి ఏర్పాటు చేసిందని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శనివారం జోన్ 3లో 18వ వార్డు నందు గల ఎంవిపి కాలనీ సెక్టార్ 6, 7లో నాలుగు వీధి కుళాయిలను నగర మేయర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉంచి, వారి దాహార్తిని తీర్చేందుకు జివిఎంసి నిధులతో ఈ వీధి కుళాయిలను ప్రారంభించడమైనదన్నారు. ఈ త్రాగు నీరును ఆయా ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా, ప్రతీ నీటి బొట్టును ఆదా చేసుకోవాలని మేయర్ ప్రజలను కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో 18వ వార్డ్ కార్పొరేటర్ గొలగాని మంగవేణి, తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, వైసిపి కార్యకర్త పుక్కల ధనలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, సహాయక ఇంజనీర్ షేక్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు చేరడంలో

## సర్పంచులు కీలక పాత్ర వహించాలి - ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు సక్రమంగా చేయ డంలో సర్పంచులు కీలకపాత్ర వహించాలని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలం లోని సర్పంచ్ లతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాద యాత్రలో ఇచ్చిన హామీ అనేక సంక్షేమ పథకా లను రాజి లేకుండా చేపడుతున్నారని, స్థానిక ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల్లోని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఒక ఫలాలు అందేలా చూడాలని కోరారు. అంతకుముందు చీడికాడ రోడ్డులోని నూకాంబిక అమ్మవారి ఆలయం సమీపంలో చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బిర్లంగి ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలను నాటారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చీడికాడ రోడ్లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

## సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

మాకవరపాలెం : సారా విక్రయాలు చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్సై రామకృష్ణ తెలిపారు. మండలంలోని వీరపు రాజుపేట గ్రామానికి చెందిన పి.వీరభద్ర రావు సారా విక్రయిస్తున్నట్లు సమాచారంతో తనిఖీలు చేయగా తన ఇంటిలో ఉన్న నాలుగు లీటర్ల సారా స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

## ఈ నెల 19 నుంచి సదరం క్యాంపులు

### ఎంపిడిఒ పిఎస్ఎన్.మూర్తి



కొయ్యూరు : కరోనా నేపథ్యంలో నిలిచిన సదరం క్యాంపులు ఈ నెల 19 నుంచి నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ పిఎస్ఎన్.మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ధృవపత్రాలు జారీకి నిర్వహించే ఈ క్యాంపులకు మీ సేవ కేంద్రాలలో స్లాట్ చేసుకోవాలని సూచించారు.

## అందరూ గ్రామాల రెవిన్యూ అధికారులు మరియు విలేజి సర్వేయరులు



అనంతగిరి : అనంతగిరి మండలంలో గల అన్ని సచివాలయంలలో పూర్తి సిబ్బంది ప్రతిదినము శని వారం నుంచి తప్పకుండా గ్రామ సచివాలయం లో మరియు సచివాలయం సిబ్బంది అందరు వారికి సంబంధించిన సచివాలయంలో బయోమెట్రిక్ హాజరు వేసుకొని తదుపరి ఫీల్డ్ కు వెళ్లి యున్నా సరే తప్పకుండా సచివాలయంలలో మధ్యాహ్నం 3నుండి 5వరకు హాజరుగా వుండెదరు మరియు సెలవులు కూడా ఆన్‌లైన్‌లో హెచ్ఆర్ఎం సైట్‌లో పెట్టుకోవలని వుంటుంది. కావున అనంతగిరి మండలములో గల ప్రజలు నేరుగా సంబంధిత సచివాలయము నకు వారి వారి పనులు నిమిత్తము వెళ్ళవలెనని అనంతగిరి తహాశీల్దారు వెంకటవరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చిలకలగెడ్డపంచాయతీలో పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ పర్యటన



అనంతగిరి : అనంతగిరి మండలం వెంకయ్యాపాలెమ్, చిలకగెడ్డ గ్రామాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ వి.అభిషేక్. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామాల మీదుగా వెళ్లే జాతీయ రహదారి (ఎన్‌హెచ్-5 16) రోడ్డు భూమిని వాటి రికార్డులను, స్టేట్‌మెంట్స్ ని పరిశీలించారు. తాహశీల్దార్, ఆర్ఐ, విఆర్ఓ, జెఇ ఎన్‌హెచ్ వారి వెంట పాల్గొన్నారు.

### విద్యార్థి సంఘాలు 19 న తలపెట్టిన ఛలో తాడేపల్లి కార్యక్రమానికి పోలీసుల అనుమతి లేదు : గుంటూరు అర్బన్ ఎస్పీ

అనంతగిరి : ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది కానీ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తుల యొక్క పనులకు అంతరాయం కలిగించడం, హైకోర్టు, రాజభవన్, సెక్రటేరియట్, ముఖ్యమంత్రి కాంప్ కార్యాలయం తదితర ముఖ్యమైన కార్యాలయాలు ముట్టడించడం చట్టరీత్యా నేరం. ముట్టడి లాంటి చర్యలకు ప్రజాస్వామ్యం లో చోటు లేదు. ఎక్కడైనా నిరసన కార్యక్రమాలు, సభలు, సమావేశాలు చేపట్టాల్సి ఉంటే నిబంధనల మేరకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమతిలేకుండా ఆందోళన కార్యక్రమాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు కోవిడ్ నిబంధనల ఉల్లంఘనల కింద కేసులు నమోదు చేస్తాం. ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉందన్న విషయాన్ని అందరూ గమనించాలి. అమాయక నిరుద్యోగుల ముసుగులో సంఘ విద్రోహ శక్తులు ప్రవేశించే అవకాశమూ ఉంది. బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడటం మనందరి భాద్యత.

## ఎన్టీపీసీ సహకారముతో ఉచిత మెడికల్ క్యాంపు




పరవాడ : హెల్త్ ఏజ్ ఇండియా ఎన్టిపిసి వారి సౌజన్యంతోఎస్సీ కాలనీలో ఉచిత మెడికల్ చెకప్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40 మంది ఉచితంగా చెకప్ చేశారు.ఎన్టిపిసి వారి సౌజన్యంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు హెల్ప్ ఏజ్ ఇండియా ఎంతగానో ఉపయోగపడుతుంది.కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని డాక్టర్. పి. సత్య సౌజన్య (ఎం.బి.బి.ఎస్),సోషల్ వర్కర్ ఏ. వినోద్, ఫార్మసిస్ట్ జి.రామకృష్ణ, పాజెక్ట్ ఆఫీసర్ కె.వి.రావు మరియు కాలనీలో ఉన్న యువత పాల్గొన్నారు.

## ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో దిశా యాప్ అవగాహన సదస్సు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఎమ్.రవీంద్రనాధ్ బాబు ఐ.పి.యస్ వారి ఆదేశాలపై పెద్దాపురం సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ అరిటకుల.శ్రీనివాసరావు. ప్రత్తిపాడు ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు ఉత్తర్వులు మేరకు శనివారం అన్నవరం ఎస్సై రవికుమార్ మరియు కొంతంగి గ్రామ పెద్దలు మహిళలు/ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రయోగించే సాధనం దిశ యాప్ ని గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మహిళా పోలీసులు,మహిళా మరియు మహిళా మిత్ర సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి దిశ యాప్ వల్ల కలిగే ఉపయోగాలు గురించి వార్డు మహిళా పోలీసులు గ్రామ మహిళా పోలీసులు ప్రతి ఒక్కరికి కూడా అవగాహన కల్పించి మహిళలు బాలికల యొక్క ఆండ్రాయిడ్ ఫోన్ లో దిశ యాప్ డౌన్లోడ్ చేసి ప్రత్యేక కార్యా చరణ ప్రణాళిక అమలు ను మహిళా పోలీస్ సిబ్బంది దిశ యాప్ ఉపయోగాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమలో అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్సై రవికుమార్ కొంతంగి గ్రామం మహిళలతో వారి యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో దిశ యాప్ డౌన్లోడ్ కార్యక్రమం గురించి వివరించడం జరిగింది.

## వాలంటీర్ నానాజీ సేవలు అభినందనీయం



దిబ్బ పాలెం లో వృద్ధురాలు నుంచి ఈకేవైసీ సేకరిస్తున్న గజపతినగరం గ్రామ వాలంటీర్ కాపారపు నానాజీ

చోడవరం : మండలంలోని గజపతి నగరం గ్రామంలో గ్రామ సచివాలయం వాలంటీర్ గా సేవలందిస్తున్న కాపారపు నానాజీ ఉత్తమ సేవలు అందిస్తుండటంతో పలువురు అభినందిస్తున్నారు. గ్రామానికి చెందిన కనీ శెట్టి నూకరత్నం అనే వృద్ధురాలు ఇటీవల పక్షవాతానికి గురై అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకున్న అనంతరం అనకాపల్లి మండలం దిబ్బ పాలెం గ్రామంలోని తన అల్లుడు కుమార్తె ఇంటి వద్ద ఉంటుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ పెన్షన్ కానుక తీసుకుంటున్న ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ తీసుకోవాలని వాలంటీర్లకు ఆదేశాలు జారీ చేయడంతో గ్రామ వాలంటీర్ నానాజీ వెంటనే స్పందించి వృద్ధురాలు నూకరత్నం ఉంటున్న గ్రామానికి గురువారం స్వయంగా వెళ్లి ఈకేవైసీ సేకరించారు. వృద్ధురాలు అనారోగ్య కారణంతో రాలేని పరిస్థితిలో ఉన్నట్లు తెలుసుకున్న వాలంటీర్ నానాజీ చొరవ తీసుకుని వెళ్లడంతో గ్రామంలోని పలువురు ఆయనను అభినందించారు. కుమార్తె వివాహం చేయడంతో వృద్ధురాలు నూకరత్నం గజపతినగరంలో ఒంటరిగా నివాసం ఉంటుందని, ప్రభుత్వం అందించే వైయస్సార్ చేయూత పెన్షన్ ఆమెకు ఎంతో ఆసరాగా అండగా ఉంటుందని, ఈ కేవైసీ జరగకపోతే పెన్షన్ నిలిచిపోయే అవకాశం ఉండడంతో ఆమె ఉంటున్న ఊరు వెళ్లి ఈ కేవైసీ తీసుకున్నానని, వాలంటీర్ గా ప్రభుత్వం తనకు ఇచ్చిన బాధ్యతను నిర్వహించాలని పేర్కొన్నారు.

వాలంటీర్స్ ప్రతి ఒక్కరూ ఉత్తమ సేవలు అందించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి మంచి పేరు తీసుకురావాలని గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కాళ్ల వెంకటలక్ష్మి కన్నంనాయుడు, వార్డ్ మెంబర్ ఆడారి సోమేశ్వరరావు ఆకాంక్షించారు.

## చెత్త నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రచార జాతా




పెద్దాపురం : ప్రజలపైన భారాలు మోపే విధంగా ఆస్థివిలువ ఆధారంగా ఆస్థిపన్ను పెంపుదల చేయడం, చెత్తపన్ను వేయడానికి నిరసిస్తూ పట్టణ పౌర సమాఖ్య ఆధ్వర్యంలో 2వ రోజు ప్రచార జాతా పాత పెద్దాపురం బొమ్మల గుడివీధి సెంటర్ లో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బుడతా రవీంద్ర, పట్టణ పౌర సమాఖ్య నాయకులు సిరిపురపు శ్రీనివాస్ లు ప్రసంగించారు. ఆస్థివిలువ ఆధారంగా పెంచడం అంటే ప్రజల పట్ల గౌరవం లేదని అర్ధం చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలపైన భారాలు పడకుండా చూడాలని కోరారు. కౌన్సిలర్స్ గా గెలిచి 3 నెలల కాలంలోనే ప్రజలపైన భారాలు వేయడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి సహకారం అందించడం మంచిది కాదని అన్నారు. కేంద్రం అమలు చేయమంటున్న విధానాలను రాష్ట్రం అమలు చేయడం దారుణమన్నారు.

ఈ కార్యక్రమంలో ప్యాస వీరబాబు, బుడతా హేమంత్, ఇస్మాయిల్, వినియోగదారుల సంఘం నాయకులు బళ్ళమూడి సూర్య నారాయణ, ప్రజానాట్య మండలి నాయకులు డి.కృష్ణ, రొంగల వీర్రాజు, మహపాతిన రాంబాబు, సిఐటియు నాయకులు గూనురు రమణ, క్రాంతి కుమార్, సాహితీ స్రవంతి నాయకులు వంగలపూడి శివకృష్ణ, చల్లా విశ్వనాధం ఐద్వా నాయకులు ఆర్. సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జీవీ కి అభినందించిన విశాఖ ఎంపీ ఎం.వి.వి

### - లాసన్స్ బే కాలనీ పార్టీ ఆఫీస్ లో పుష్పగుచ్ఛాలతో సన్మానం



విశాఖపట్నం : విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించబడిన గన్నమనేని వెంకటేశ్వరరావు ని విశాఖ ఎంపీ ఎంవి సత్యనారాయణ క్రెడాయ్ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా జి.వి కి పుష్పగుచ్ఛాలు అందజేసి . అభినందించారు.ఈ సందర్భంగా విశాఖ ఎంపీ

ఎం. వి .వి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన జి.వి లాంటి వ్యక్తులకు ఈ పదవి రావడం చాలా సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా జి.వి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో విశాఖకు పెద్దపీట వేయడం జగన్ మార్క్ కి నిదర్శనం అన్నారు.పార్టీ కోసం కష్ట పడిన వారికి జగన్ కచ్చితంగా గుర్తింపు ఇస్తారని అన్నారు.తన మీద నమ్మకంతో సీఎం జగన్ తనకి ఇచ్చిన బాధ్యతని చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు.విశాఖను దేశంలో ప్రముఖ నగరాలతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన గన్నమనేని వెంకటేశ్వరరావు తన యొక్క సేవలను గుర్తించి ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు (44) బయోడేటా.... -జి. వి గా అందరికీ సుపరిచితమైన వ్యక్తి గన్నమనేని వెంకటేశ్వరరావు

-ఈయన పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గానికి చెందిన వారు..

-2002వ సంవత్సరంలో చార్టెడ్ అకౌంటెంట్ పూర్తి చేసి తదుపరి 20 సంవత్సరాల సుదీర్ఘ అనుభవాన్ని కలిగి ఉన్నారు

-నగరంలో లో చార్టెడ్ అకౌంటెంట్ లో వీరు అత్యుత్తములు

-తండ్రి జనార్ధన రావు సుదీర్ఘకాలంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీకి విస్తృత సేవలు చేసి తదుపరి ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరి ఇతోధికంగా సేవలందించారు ...

-ఆయన సేవలకు మెచ్చిన జగన్ ,అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ చైర్మన్ (గోపాలపురం, పశ్చిమ గోదావరి జిల్లా గా ఆయనకి అవకాశం కల్పించారు..

తండ్రి మార్గంలోనే తనయుడు:::::::ు-

-తండ్రి మార్గంలోనే ఆయన తనయుడి ప్రయాణం సాగింది... గన్నమనేని వెంకటేశ్వరరావు కేరాఫ్ జి .వి కూడా తన రాజకీయ ప్రస్థానంలో చెరగని ముద్ర వేసుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన అప్పటినుంచి పార్టీలో ఉన్నా, 2014 సంవత్సరం నుంచి పార్టీ అభివృద్ధికి తనదైన శైలిలో బాటలు వేశారు...

-ఈ క్రమంలో తన కార్యదక్షతను నేరుగా వైయస్ జగన్ వ్యక్తిగతంగా ప్రశంసించే స్థాయికి చేరుకున్నారు.. - ఇక 2019 నుంచి విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పార్టీ విజయానికి వారధిని కట్టారు.. -తన సహచర మిత్రులు ప్రస్తుత విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం .వి .వి సత్యనారాయణ గారికి సాధారణ ఎన్నికల సమయంలో అజాతశత్రువు గా ఉంటూ విజయానికి పథక రచన చేశారు..

-విశాఖపట్నం నగరంలో మంచి పేరు సంపాదించుకున్న జి . వి సేవలను గుర్తించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించారు.

## అమెరికా ఇండియన్ ఫౌండేషన్ వారు గ్రహణం మొర్రి బాలునికి శస్త్రచికిత్స





అనంతగిరి : అమెరికా ఇండియన్ ఫౌండేషన్ మరియు స్మైల్ ట్రైన్ సహ కారంతో అనంతగిరి మండలం లొంగు పర్తి పిహెచ్చెసి పరిధిలో వాలాసి సబ్ సెంటర్ బొడ్డపాడు గ్రామంలో కొర్ర రమాదేవిభర్త సింహాద్రి అనే దంపతులకు గ్రహణంమొర్రి తో బిడ్డ జన్మించడం జరిగింది. పెంచేసి మాన్సి సంస్థ వారు ఈ వ్యాధిని గుర్తించి సంస్థ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీ కృష్ణకి తెలియపరచడం వలన ఏ ఐ ఎఫ్ మరియు స్మైల్ ట్రైన్ వారి సహకారంతో ఉచితముగా శాస్త్ర చికిత్స చేయడం జరిగింది శస్త్ర చికిత్స సత్ ఫలితాన్ని ఇవ్వడంతో కుటుంబ సభ్యులందరూ ఆనందం వ్యక్తం చేసారు ఈ సందర్భముగా క్లస్టర్ కోఆర్డినేటర్, కె,అప్పలకొండ మండల కోఆర్డినేటర్ సంపత్, ఎస్‌పిఎం శ్రీ కృష్ణకి కుటుంబ సభ్యులు అందరూ కృతజ్ఞతలు తెలిపారు.

### ఆదివాసి మహిళా షాప్ కూల్చివేసిన ఘటనపై నిరసనగా

## నల్ల బ్యాడ్జీలతో హుకుంపేట మెయిన్ రోడ్ వారపు సంతలో ర్యాలీ




హుకుంపేట : హుకుంపేట ఆదివాసి మహిళా షాప్ కూల్చిన ఘటన జరిగి నేటికి 20 రోజులు గడుస్తున్నా, తమకు న్యాయం చేయాలని అనేక రూపాల్లో ఉద్యమాం చేపడుతున్న , 13 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు కనీసం స్పందించకపోవడంతో, ఈరోజు హుకంపేట మండల కేంద్రంలో దీక్షకు సంఘీభావంగా నల్ల బ్యాడ్జీలతో అఖిలపక్ష నాయకులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముందుగా దీక్ష శిబిరం నుండి ర్యాలీ ప్రారంభమై ఆదివాసి మహిళా షాపును కూల్చివేసిన హుకుంపేట మండల తాహసిల్దారు వై వి కోటేశ్వర్రావు, పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, 2 లక్షల రూపాయలు డిమాండ్ చేసిన తహసీల్దార్ వై వి కోటేశ్వర్రావు, వీఆర్వో మీసాల సింహాచలం, పై క్షణమే సస్పెండ్ చేయాలని, ఆదివాసీ ప్రాంతాల్లో 1/70 చట్టాం పటిష్టంగా అమలు చేయాలని, లంచగొండి తాహసిల్దార్ గోబ్యాక్ నినాదాలతో మెయిన్ రోడ్డులో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కొర్ర కాసులమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు స్వామి, ప్రజా యోధుడు జె శ్రీ హర్ష మాట్లాడుతూ: ఘటన జరిగి 20 రోజులు గడుస్తున్నా నేటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించక పోవడం చాలా దుర్మార్గమని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరి కోసం పని చేస్తున్నారో దీనిబట్టి స్పష్టంగా అర్థమవు తుందని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఆదివాసీ మహిళకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని వారన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగు యువత మండల కార్య దర్శి సిహెచ్ శంకర్, సర్పంచుల ఫోరం నాయ కులు రేగం రమేష్, గిరిజన సంఘం మండల కార్యదర్శి టి కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ, గిరిజన సంఘం నాయకులు రామారావు, సిపిఎం పార్టీ మండల నాయకులు సుడిపల్లి కొండలరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి లక్ష్మణ్ రావు, దేవిరాజు, మహిళా నేతలు , కంబిడి లత కుమారి, రూడి రవణమ్మ, కూడా కిషోర్ బాధితులు కొర్లబు సూర్య మణి ,గోపాల్, తదితరులు అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.

# పని చేసే వారికి ప్రాధాన్యతే సీఎం జగన్ లక్ష్యం

## 'చొక్కాకుల' కు పదవి పట్ల చొక్కాకుల అభిమానులు హర్షం

## చొక్కాకుల నివాసం వద్ద సంబరాలు- వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం





సీతమ్మధార : పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహించటం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు పేర్కొన్నారు. ముందుగా చొక్కాకుల కు విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులుశ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు ఫోన్ ద్వారా చొక్కాకుల లక్ష్మీ వెంకట్రావుకు తమ ఆశీస్సులు అందజేశారు. విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం & కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్మన్ గా నియమితులైన రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు సతీమణి లక్ష్మీ వెంకట రావు ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో శనివారం సీతమ్మధారలోని చొక్కాకుల వెంకట్రావు నివాసం వద్ద నగరానికి చెందిన పలువురు నాయకులు, చొక్కాకుల అభిమానులు, ప్రతినిధులు సంబరాలు జరుపుకున్నారు.

మిఠాయిలు పంచి పెడుతూ, పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ముఖ్యమంత్రి జగన్ కు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తూ వారి ప్రగతికి చేయూతనందించే వ్యక్తిగా జగన్ గుర్తింపు పొందారని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రోత్సాహం, ఉత్తరాంధ్ర వైసిపి రథసారథి, ఎంపీ రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ఆశీస్సులు తమపై ఉండాలని, తనకు ముఖ్యమంత్రి అప్పగించిన బాధ్యతను సంపూర్ణంగా నెరవేరుస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి, పార్టీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. చొక్కాకుల లక్ష్మి వెంకట్రావు కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో

మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, వైకాపా నాయకులు బొడ్డేటి కాశీ విశ్వనాథ్, రాష్ట్ర విఆర్ఓ సంఘం మాజీ అధ్యక్షుడు ఈర్లె శ్రీరామ్మూర్తి, 14వ వార్డ్ కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు,42 వ వార్డ్ కార్పొరేటర్ ఆళ్ల లీలావతి,49 వ వార్డ్ కార్పొరేటర్ అల్లు శంకర్, అంతకపల్లి సర్పంచు సబ్బవరపు నారాయణమూర్తి, సబ్బవరం మాజీ మండల అధ్యక్షుడు సబ్బవరపు ముత్యాల నాయుడు,వైకాపా విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోటానా రాము, నగరంలోని వివిధ వార్డుల నుంచి వైకాపా అభిమా నులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# న్రేడ్కాప్ ఛైర్మన్ గా కె.కె రాజు

## రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన కె.కె రాజు



విశాఖ సిటీ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం ప్రకటించిన నామినేటెడ్ పోస్టులలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ను న్రేడ్కాప్ చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భం గా రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ని హైదరాబాదులో కలిసి కె.కె రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భం గా కె.కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి నాకు అప్పజెప్పిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి (న్రేడ్కాప్) సంస్థను మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

# సామాజిక వికాసం... సమున్నత ఆశయం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



విశాఖపట్నం : రాష్ట్రంలో సామాజిక వికాసం సాధించే సమున్నత ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ నామినేటెడ్ పదవులను పొందిన వారిని ఆయన అభినందించారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం, ప్రాధాన్యతలను కల్పిస్తూ ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా సామాజిక సమతూకం పాటిస్తూ ఆయన పనిచేస్తున్న విధానం దేశానికి ఆదర్శనీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ సామాజిక న్యాయ సలహాదారుగా నియమితులైన జూపూడి ప్రభాకర్‌ను, రాష్ట్ర మైనారిటీ(క్రిష్టియన్) ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బి.జాన్ వెస్లీలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఏయూ పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన సూచించారు. నూతనంగా పదవులు సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# కోవిడ్ వ్యాప్తి నియంత్రణకు నిరంతరం కృషి చేస్తున్న జివిఎంసి

## - జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం :- విశాఖ నగరంలో కొవిడ్ వైరస్ వ్యాప్తిని నియంత్రించడంలోనూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ నిరంతరం వారికి సేవలు అందించడంలోనూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తుందని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన తెలిపారు. శనివారం "జనాగ్రహ సిటీ పాలిటిక్స్ ఫోరమ్" (లాభాపేక్ష కాని ఆర్గనైజేషన్) వారు సిటీస్ ఫైట్ కోవిడ్ అనే అంశంపై మొదట సీరీస్ లో భాగంగా నాలుగు రాష్ట్రాలకు చెందిన నలుగురు నగర మున్సిపల్ కమిషనర్ల తో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన తన ఛాంబర్ నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డా. జి.సృజన మాట్లాడుతూ జివిఎంసి పరిధిలో 8 జోనులలో 98 వార్డులుతో కూడిన నగరంలో 20 లక్షల జనాభా కలిగి ఉందని అన్నారు. గత సంవత్సరం మొదటి సారిగా వచ్చిన కోవిడ్-19 వైరస్ వ్యాప్తిని తెలుసుకోవడానికి కొంత సమయం పట్టిందన్నారు. ఈ వైరస్ విపరీతంగా వ్యాప్తి చెందిన ప్రదేశాలలో ప్రజలను అప్రమత్తం చేస్తూ, వారికి కావలసిన సదుపాయాలను కల్పించడం అయిందన్నారు. అన్ని చోట్లా సోడియం హైపోక్లోరైట్ చల్లించటంతో పాటు, కర పత్రాలు, బ్యానర్లు, హోర్డింగులు, మైక్ ఆటోలు ద్వారా, ఎఫ్.ఎం.రేడియోలు, టీవీ ఛానల్లు ద్వారా వైరస్ వ్యాప్తిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం అయిందన్నారు. వైరస్ వ్యాప్తి విస్తృతంగా ఉన్న ప్రాంతాల్లో కోవిడ్ కంటెయిన్మెంట్ జోన్లను ఏర్పాటు చేసి, ప్రజలు వైరస్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసినదిగా వారికి ప్రచార కార్యక్రమాల ద్వారా తెలియ చేయడమైనదన్నారు. కోవిడ్ వ్యాధి నిర్ధారణ కొరకు యాంటిజెన్, ఆర్.టి.పి.సి.ఆర్ పరీక్షలను ప్రజలకు చేయించడం అయినదన్నారు. వ్యాధి సోకిన వారిని అంబులెన్స్ ల ద్వారా ఆసుపత్రులకు, కోవిడ్ కేర్ సెంటర్ల కు తరలించే కార్యక్రమాలు చేపట్టడమైనదన్నారు. కోవిడ్ వైరస్ వ్యాప్తి రెండవ దశ ప్రారంభంలోనే కోవిడ్ వైరస్ వ్యాప్తి పై అవగాహన ఉన్నందున సులువుగా కోవిడ్ వ్యాధులను నివారించేందుకు, వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు తగిన చర్యలు చేపట్టడమైనదన్నారు. 104 అంబులెన్స్ లను ఏర్పాటు చేసి ప్రజలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపామన్నారు.

జివిఎంసికి వార్డ్ సచివాలయాల వ్యవస్థ ద్వారా, ఇంటింటికీ జరిపిన లో ప్రైమరీ, సెకండరీ కాంటాక్ట్ లు గల వారిని గుర్తించి, పాజిటివ్ వచ్చిన వారిని ఆసుపత్రులకు తరలించడమైనదన్నారు. అప్పటికే కోవిడ్ టీకాలు అందుబాటులో ఉండటం వలన ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటగా ఫ్రంట్లైన్ వారియర్స్ కు తదుపరి 45 సంవత్సరాలు దాటిన వారికి యుద్ధ ప్రాతిపదికన కోవిడ్ టీకాలు వేయించే కార్యక్రమం చేపట్టడమైనదన్నారు. కోవిడ్ వైరస్ వ్యాప్తి రెండు దశలలో జివిఎంసి అన్ని మార్గాల ద్వారా ప్రజలకు నిరంతరం సేవలందించినదని కమిషనర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఒరిస్సా రాష్ట్రం నుంచి కటక్ మున్సిపల్ కమిషనర్ కుమారి అనన్యా దాస్(ఐ.ఏ.ఎస్), గుజరాత్ రాష్ట్రం నుంచి సూరత్ డిప్యూటీ కమిషనర్ డా. ఆశిష్.కె.నాయక్,

అస్సాం రాష్ట్రం నుంచి గౌహతి అదనపు కమిషనర్ పులక్ మహంతలు పాల్గొని, కోవిడ్ వైరస్ వ్యాప్తి, వాటి నియంత్రణ, ఎదుర్కొనే సమస్యలు, పరిష్కార మార్గాలను, వారి వారి నగరాల్లో చేపట్టిన కార్యక్రమాలను తెలిపారు.



విశాఖ పార్లమెంట్ సభ్యులు .యం.వి.వి.సత్యనారాయణ తో కలిసి ఆయన కార్యలయం లో గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన ప్రముఖ ఆడిటర్ గన్నమాన వెంకటేశ్వర రావు (జీ.వి)ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ .



నామినేటెడ్ పదవుల్లో భాగంగా విశాఖ మెట్రో రీజనల్ డెవలప్మెంట్ అథారిటీ బోర్డ్ చైర్మన్ గా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా పార్టీ బడుగు బలహీన వర్గాలను ఎప్పుడూ కూడా గుర్తించే కుటుంబ వైఎస్ కుటుంబాన్ని అన్నారు. ఈ యొక్క పదవి నాకు ఇచ్చినందుకు రాష్ట్రం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఉత్తరాంధ్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ విజయసాయి రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మొదటినుండి కష్టపడిన నాయకులను, కార్యకర్తల్ని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే విధంగా వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మరియూ డైరెక్టర్లు ప్రకటనలో దక్షిణ నియోజకవర్గం నుండి సీనియర్ నాయకుడు జాన్ వెస్లీ ని ఆంధ్ర ప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ సనపల రవీంద్ర భరత్ కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఆయనతో 39వ వార్డు ఇంచార్జి కొల్లి సింహాచలం, స్టేట్ బిసి సెల్ సెక్రటరీ బేవార మహేష్, మహిళా నాయకులు సలాధి భాను, రీసు అనురాధ పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com